స్థాపితము 1926 రిజిస్టరు నెం. ఎ 98

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 329 - :: హైదరాబాద్ సోమవారం 18 - 12 - 1961 :: - 4 పేజీలు 7 నయాపైసలు

శ్రీ విద్యా జాతీయ సంఘం పునర్నిర్మాణం

న్యూఢిల్లీ, డిసెంబరు 17: శ్రీమతి రమాశరణ్ అధ్యక్షురాలుగా శ్రీ విద్యా జాతీయ సంఘాన్ని భారత ప్రభుత్వం తిరిగి ఏర్పాటు చేసింది. పాఠశాల స్థాయిలో ఆడపిల్లలయొక్కయు, పెద్దవారైన మహిళలయొక్కయు విద్యా విషయంలో ప్రభుత్వానికి సలహా ఇచ్చేందుకుగాను 27 గురు సభ్యురాండ్రతో ఈ సంఘం 1959 లో ఏర్పాటు చేయబడింది. పునర్నిర్మించబడిన సంఘంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతరఫున శాసనసభ్యురాలు శ్రీమతి అమ్మన్న రాజాసభ్యులు.

మూడవ ప్రణాళికలో రామపాదసాగరం

హైద్రాబాద్, డిసెంబర్ 17

మూడవ ప్రణాళికా కాలంలో రామపాదసాగరం స్కీము చేపట్టబడుతుంది.

ఈ ప్రాజెక్టు గూర్చి తగు దర్యాప్తు జరుపబడిన తర్వాత ఇప్పుడు పడ్డ గోదావరిపై ఆనకట్ట కట్టడానికి పోలవరంవద్ద బ్యారేజి నిర్మాణానికి రెండువైపులా రెండు కాలువల త్రవ్వకానికి ఉద్దేశింపబడింది. ఈ ప్రాజెక్టు పూర్తి చేయబడిన గోదావరి డెల్టాలో పంటకు నాల్గు లక్షల ఎకరాల భూమికి నీరు లభిస్తుంది. కాలువ తొలి దశలో డాము నిర్మాణానికి రు. 14 కోట్లు కావాలి.

భారత రక్షణ దళాలచే గోవా ఆక్రమణ ప్రారంభం

గోవాలోని పోర్చుగల్ గవర్నర్ జనరల్ లిస్బన్ పలాయనం

పోర్చుగల్ సైనికుల విధ్వంసన కాండను నిరోధించాలని గోవన్‌లకు హెచ్చరిక

బొంబాయి, డిసెంబరు 17

భారత భూభాగంపైగల తుది వలసతత్వ చిహ్నమగు పోర్చుగల్ లంకల విముక్తికి భారత సైన్యాలు నేడు గోవా వైపుకి విజృంభించాయి- గోవన్‌ల దాస్యశృంఖలాల విచ్ఛేదం చేయడానికిగనుకట్టాయి. ఇప్పటివరకుమూడు గామాల వశపర్చుకున్నవి.

గోవా సమస్య శాంతియుత పరిష్కారానికి భారత ప్రధాని చేసిన కృషి విఫలమైనందువల్ల భారత పదాతి మరియు విమాన దళాలు నేటి రాత్రి మూడు దిశలనుండి గోవాపైకి పురోగమించాయి.

ఈ రాత్రి 12 గంటలకు కొద్ది ముందు గోవా-భారత సరిహద్దులో భారత సైన్యాలు ఆయత్తమయి శతఘ్నులు, తుపాకుల ధ్వనులు మార్మోగుతుండగా గోవాపైకి పురోగమించాయి.

భారత సైన్యాలు ఒకవైపు గోవాపైకి వెళ్ళుతుండగా, పైనుండి ఐ. ఎ ఎఫ్. విమానాలు గోవన్ ప్రజలపై వేలాది కరపత్రాలు పడవేస్తూ పోర్చుగల్ నిరంకుశ పాలన నుండి వారి రక్షణకు భారత సైన్యములు వస్తున్నాయని తెలిపాయి.

భారత విమానాలు జారవిడచిన కరపత్రాలలో భారత సైన్యాలు గోవన్‌ల రక్షణకై వారి గౌరవాన్ని కాపాడటానికై అన్ని చర్యలు తీసుకోగలవని తెలుపబడింది. పోర్చుగల్ వారు యీ లంకల వదలివెళ్ళేప్పుడు అన్నింటిని ధ్వంసం చేసి, గోవన్‌ల దుస్థితిపాలుచేసి వెళ్ళప్రయత్నిస్తారని ఇప్పుడు గోవా ఏమైనా వారికి లెక్కలేదని, రైళ్ళను, బ్రిడ్జీలను, దేవాలయాలను, చర్చీలు, పాఠశాల, భవనాలను సర్వాన్ని ధ్వంసం చేస్తే గోవన్‌లు యీ విధ్వంసనాన్ని కనిపెట్టాలనీ, విధ్వంసన కార్యక్రమాన్ని నిరోధించాలని యీ కరపత్రంలో కోరబడింది. పోర్చుగల్ సైనికులు ధ్వంసం చేసేవానిని తిరిగి నిర్మించడానికి కోట్లకొలదిద్రవ్యం అవసరమౌతుంది కావున ఈ విధ్వంసనకాండను చూస్తూ ఊరకుండరాదని సూచన ఇవ్వబడింది.

గోవా గవర్నర్ జనరల్ ఆతని కుటుంబ సభ్యులు గోవా నుండి పలాయనం చిత్తగించారని ఇక్కడికి విశ్వసనీయంగా తెలుస్తున్నది. వీరుకాక మరికొందరు ఉన్నతాధికారులు గూడా గోవాను వదలివెళ్ళారట. వీరంతా కరాచీవెళ్లి అక్కడి నుండి లిస్బన్‌కు విమానంలో వెళ్లారని విశ్వసింపబడుతున్నది.

గోవా గవర్నర్ జనరల్ వసాలో డిసిల్వా కరాచికి వెళ్ళిపోయేముందు మాట్లాడుతూ పోర్చుగీస్ భూభాగంలోని ఒక సైనిక స్థావరాన్ని భారత సైన్యాలు ఆక్రమించుకున్నాయని హాంబర్గ్‌లో పత్రికా విలేఖరులకు తెలిపాడు. భారతప్రభుత్వం యుద్ధచర్యలకు పూనుకున్నదని ఆరోపించాడు.

భారత నౌకాదళ నౌకలుగూడా గోవా కోస్తా ప్రాంతంలో కాపుకాస్తున్నాయని భారత విమాన వాహక నౌక విక్రాంత్ యీ ప్రాంతంలోనే ఉన్నదని తెలుస్తున్నది.

పాండిచేరి ముప్పుకి మైళ్ళ దూరములోగల మాలిన్యమ్ భారత సైన్యాలు ఆక్రమించుకున్నాయని ఇవి ముందరు పురోగమిస్తున్నాయని తెలుస్తున్నది.

మాలిన్యమ్ భారత సరిహద్దు గ్రామం డోడామార్గుకు ఐదుమైళ్ళ దూరంలో ఉన్నది. మాయిత్ కాలువ గుండా పోర్చుగల్ నౌకలు సైన్యాన్ని గోవాకు తీసుకొనిరాకుండా ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ నిరోధించినందుకు గోవన్ రాజకీయ సదస్సు అభినందించింది.

తొలి వార్తలు

లండన్‌లోని ఆఫ్రికన్ సంస్థల కమిటి ప్రధాని నెహ్రూకు ఒక టెలిగ్రామ్‌ను పంపుతూ భారత సైన్యాల గోవా మీదికి వెంటనే పంపాలని లేనిచో గోవా అంగోలా మొజంబికిలో జరిగే పోర్చుగల్ హింసాకాండకు మిమ్ములనే నిందించవలసి రాగలదని తెలిపింది.

భారతదేశంలోని పోర్చుగీస్ లంకల ఆంతరంగిక పరిస్థితి రోజురోజుకూ అరక్షణీయంగా తయారవుతుండటంవల్ల భారత రాజధానీ వర్గాలలో ఆందోళన పెరుగుతున్నది. ఈ లంకలలో శాంతిభద్రతలు మృగ్యమవుతున్నాయి. పోర్చుగీస్ సైనికులు విప్లవవాదుల మధ్య ఘర్షణలు పెరుగుతుండటంతో పరిపాలన అస్తవ్యస్థమయి అసాంఘిక శక్తులు మరియు పోర్చుగీస్ సైనికుల చేతులలో ప్రజలు నలిగిపోతున్నారు.

పోర్చుగల్ నిష్క్రమించాలి

గోవా మొదలగు లంకలనుండి పోర్చుగల్ వైదొలగి అంతర్జాతీయ శాంతికి భంగకరమైన పరిస్థితుల తొలగించాలని భారత ప్రభుత్వం పోర్చుగల్‌ను కోరింది. ఐక్యఅరబ్ రిపబ్లిక్ మరియు బ్రాజిల్ దౌత్య కార్యాలయాల్యద్వారా పోర్చుగల్ ప్రభుత్వానికి భారత ప్రభుత్వం అందచేసిన నోట్‌లో ఈ అభ్యర్థనను చేసింది. భారత ప్రజలు ఈ లంకల విముక్తి చేయడానికి కృతనిశ్చయమై ఉన్నారనిగూడా తెలిసింది.

ఇండియా గోవా సరిహద్దులలో పరిస్థితిని గమనించుటకు అంతర్జాతీయ పర్యవేక్షకుల పంపాలన్న పోర్చుగల్ లేఖకు ఇచ్చిన సమాధానంలో పైవిధముగా కోరబడింది.

గోవాలో పరిస్థితి

బండాకు సమీపంలో ఉత్తర సరిహద్దుపైగల ఫాకిర్ పట్టివద్ద గత రాత్రి పోర్చుగీసు సైనికులు ముందుకు చొచ్చుకొని వచ్చారు. అక్కడ జరపలాకాచే భారత సిబ్బందిపై కాల్పుల జరిపారు. భారత గస్తీ దళం వారు వెంటనే ప్రత్యుత్తరం చెప్పగా పోర్చుగీస్ సైనికులు పారిపోయారు.

నిన్న పోర్చుగీస్ అధికారులు ఖాళీచేసిన పోలిమ్ వద్దగల పోర్చుగీస్ కస్టమ్స్ చెక్ పోస్టును గోవన్ రహస్య కార్యకర్తలు పేల్చి పారవేశారు ప్రేలుడు ధ్వని మజాలిగోటిన్ జాగ్‌లకుగూడా వినిపించింది. పోర్చుగీస్ అధికారులు ఇక్కడినుండి 28 మైళ్ళ దూరంలోగల జాలికి వెళ్ళిపోయారట. మజాలికి మూడున రెండు మైళ్ళ దూరంలో చిరెఖాన్ వద్ద స్టేట్ రిజర్వు పోలీసు మరియు పోర్చుగీసులమధ్య కాల్పులు జరిగాయి. పోర్చుగీస్ సైనికులు గోవన్ విప్లవవాదుల మధ్య ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి పెయిన్‌గినివద్ద జరిగిన ఘర్షణలో ఐదుగురు పోర్చుగీస్ సైనికులు చనిపోయారట. డామన్‌లో పోర్చుగీస్ సైనికులకు జాతీయవాదులకు జరిగిన ఘర్షణలో అరుగురు పోర్చుగీస్ యూరోపియన్ సైనికులు చనిపోయారట. వెర్‌చుడ్ వద్ద పోర్చుగీస్ సైనికులు కందకాల త్రవ్వుతున్నారని చెప్పబడుతున్నది.

గోవాపై డాన్ వాదనకు సమాధానం

న్యూఢిల్లీ, డిసెంబర్ 17

భారతదేశంలోని పోర్చుగీస్ లంకలు విముక్తం చేయబడిన తర్వాత పాకిస్తాన్‌కు గూడా అందుభాగం కావాలని డాన్ పత్రికలేవదీసిన వాదనపై విదేశాంగ మంత్రాంగ ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానిస్తూ గోవా భౌగోళికంగా భారతదేశ అంతర్భాగమని పాకిస్తాన్ మత ప్రాతిపదికపై విభాగింపబడిందని ఆ సూత్రం గోవాకు వర్తింపచేయడానికి వీలులేదని ఫ్రెంచి లంకలు భారతదేశంలో విలీనమైనట్లే గోవాగూడా ఇండియాకు చెందాలని సూచించారు.

దక్షిణాఫ్రికాలో విప్లవ చర్యలు

ప్రభుత్వ భవనాల విధ్వంసానికి ప్రయత్నం

జోహాన్స్‌బర్గు, డిసెంబర్ 17

జోహాన్స్‌బర్గులోను పోర్టు ఎలిజబత్‌లోను పోస్టాఫీసులను మున్సిపల్ భవనాలను పేల్చివేయ జరిగిన ప్రయత్నంలో ఒక ఆఫ్రికన్ మరణించాడు మరొకనికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

ఈ రెండు పట్టణాలలోను డర్బన్, కేప్ టౌన్‌లలోను ప్రభుత్వ భవనాల కాపాడటానికి పోలీస్ సిబ్బంది నియోగించబడింది.

గోవాపై ఇండియాకు తూర్పుజర్మనీ మద్దతు

మద్రాస్, డిసెంబర్ 17

గోవాను, భారతదేశంలోని ఇతర పోర్చుగల్ లంకలను విముక్తం చేయడానికి భారత ప్రభుత్వం తీసుకునే చర్యకు తమ ప్రభుత్వపు పూర్తి మద్దతు కలదని జర్మన్ డెమాక్రటిక్ రిపబ్లిక్ డిప్యూటీ చైర్‌మన్ మాక్స్ సెఫ్రిన్ తెలిపారు.

భారతదేశంలోని ఇటీవలి పరిణామాల తూర్పు జర్మనీ ప్రభుత్వం పరిశీలిస్తూ ఉన్నదని, ప్రపంచంలో ఏ ప్రాంతమందైనా వలసలు ఉండగూడదనే తమ ప్రభుత్వం మరియు ప్రజల అభిమతమని సెఫ్రిన్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇక్కడ సూచించారు.

ముఠరికి పేటల నిర్మూలనకు సమగ్ర పథకం ఆవశ్యకత

నగరంలో గోష్ఠిని ప్రారంభిస్తూ కేంద్ర గృహవసతి మంత్రి ఉద్ఘాటన

హైద్రాబాద్, డిసెం 17

తక్కువ ఆర్జనాపరులకొరకు గృహ నిర్మాణ పథకాలు అమలు పరచుటతోపాటు ముఠరివాడల సమస్యలను తొలగించుటకై నిర్వహణ సాంకేతిక సిబ్బందితోసహా తగు సాధన సామగ్రిని రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల స్థాయిలో సమకూర్చాలని యీ సాధన సంపత్తి సక్రమంగా వినియోగమయ్యేటట్లు చూడాలని కేంద్ర ప్రభుత్వ పనులు గృహనిర్మాణం సరఫరా శాఖల మంత్రి డా॥ బెజవాడ గోపాలరెడ్డి సలహా యిచ్చారు.

కేంద్ర మంత్రి డా॥ గోపాలరెడ్డి ముఠరిపేటల నిర్మూలనపై శిరోజులపాటు జరిగే గోష్ఠిని నేడిక్కడ ప్రారంభిస్తూ ముఠరి పేటల నిర్మూలనకై కృషి చేయగల ఒక సంస్థను నెలకొల్పితే తాము దానికి ఎక్కువ ప్రాముఖ్యమివ్వగలమని. యిలాంటి సంస్థను యేర్పాటు చేయని పక్షంలో పరిమితమైవున్న అవకాశాలవల్ల సాధించే ప్రయోజనములు వుండవని అన్నారు.

ఈపదస్సుకు రాష్ట్రంలోని మున్సిపల్ కమిషనర్లు భారతసేవక్ సమాజ్ వంటి స్వచ్ఛంద సేవాసంస్థల ప్రతినిధులు, సాంఘిక సేవ భారత మహాసభ ఫోర్డు ఫౌండేషన్ సభ్యులు హాజరైనారు. రాష్ట్ర స్వపరిపాలన శాఖ మంత్రి మందుముల నరసింగరావు గోష్ఠి ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించారు.

ప్రదేశంలో ముఠరి చేరినప్పుడే దానికి గమనించి వెంటనే తొలగించడము అవసరం. లేకుంటే ఆ ప్రాంతం ఒక ముఠరి ప్రాంతముగా రూపొందుతుంది. ఆర్థిక అభివృద్ధి చురుకుగా జరిగే సమయంలో ముఠరివాడలు తలెత్తడం సహజం. పట్టణాలకు, నగరాలకు వచ్చివుండాలన్న అభిలాష ప్రబలిందని, వీరి రాకవల్ల యేర్పడ్డ రద్దీని సర్దుబాటు చేసుకొనే అవకాశాలు పట్టణ ప్రాంతాలలో అంతంత మాత్రంగానే వున్నందున యిబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. అయినప్పటికీ యీ జనరద్దీ అదుపులో పెట్టటమే సరియైన తీర్పు అని డా. రెడ్డి చెప్పారు.

ముఠరివాడలను నిర్మూలించి, వాటిని వాసయోగ్యంగా చేయటం కష్టసాధ్యమైన పని యన్నారాయన. 1951-61 మధ్య పట్టణాల జనాభా దాదాపు 40 శాతం పెరిగినందున వాటి పూర్తి జనాభా 20 వేలకు పైబడిందన్నారు,

ఈ రాష్ట్రంలోని బస్తీ ప్రాంతాలకు చెందిన జనాభా 20 వేలకుపైగా క్రమేణా పెరిగిందని, యీ ప్రదేశానికి చెందిన పది నగరాలలోని జనాభా ఒక లక్ష దాటిందని కేంద్ర మంత్రి వివరిస్తూ యీ విధముగా పెరిగిన జనాభాలో 15 నుంచి 25 శాతం వరకు ఇరుకుగా వుండి, ఆనారోగ్యం కాండవించే ముఠరివాడలో నివసిస్తున్నారన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ముఠరివాడల నిర్మూలన వ్యవహారం ఒక గడ్డు సమస్యగా రూపొందిందని దానిని పరిష్కరించుటకై సమగ్ర పరిశీలన జరిపి నిర్దిష్టమైన ఒక ప్రణాళికను తయారు చేసి తద్వారా పరిస్థితులను సరిదిద్దవలసిన అవసరమేర్పడిందన్న అభిప్రాయాన్ని డా॥ బెజవాడ గోపాలరెడ్డి వ్యక్తం చేశారు.

కేంద్ర మంత్రి డా॥ గోపాలరెడ్డి ముఠరివాడలను తొలగించి వాటిని అభివృద్ధి చేయుటకై నిర్దేశించిన కార్యక్రమాలు ఫలప్రదం కావడానికి రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థకు చెందిన అధికారులు, బ్రేడ్ యూనియన్ సంస్థలు, సంఘసేవాభిలాషులు, సాంఘిక సేవకులు లాన్ ప్లానింగ్ నిపుణులు ప్రజారోగ్య శాఖ అధికారులు పూర్తిగా సహకరించుటమవసరమన్నారు.

ఈ సమస్యను పరిష్కరించుటకై ఆరాష్ట్రంలో ముఠరి నిలయాలుగా వున్న 10 పట్టణాలను ముందు ఎంపిక చేసి యింకా అవసరమనితోస్తే మరికొన్నింటిని గూడ కలిపి ఆ ప్రదేశాలలో వున్న ముఠరివాడలను స్వల్పకాలంలో పూర్తిఅయ్యే పథకాలను అమలుపరచి అక్కడి అనారోగ్య వాతావరణాన్ని తొలగించి ఆ నూతనాలలో నివసిస్తున్న వారికి పునరావాస సౌకర్యాలు కల్పించాలన్నారాయన. ఈ విధంగా కల్పించే గృహ వసతులకు యీ క్రింది అన్ని హంగులు ఏర్పాటు చేయాలని డా॥ గోపాలరెడ్డి సూచించారు.

ముఠరివాడల నిర్మూలన కార్యక్రమం నిర్వహించుటకై నిర్దేశించబడ్డ నగరాల్లోను బస్తీల్లోను యీ పథకాలు అమలు చేయటం పూర్తిఅయ్యే వాటికి అక్కడ మురుగునీటి పారుదల సౌకర్యాలుమంచినీటిసరఫరాపర్చాలు పక్కాఇండ్లు దీపాల వసతి సమకూరేటట్లు చూడాలని ఆయన వివరించారు.

ముఠరివాడల నిర్మూలన కార్యక్రమాల అమలుకు అంచనా వేయబడ్డ ఖర్చులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 62 1/2నుంచి 75 శాతంవరకు లభిస్తున్న సబ్సిడీ మొత్తాలతో నిర్మించిన రెండు గదులుపెట్టు చిన్నతరహా బాడుగ యిండ్లలో నివసించవచ్చు వారివద్దనుంచి నెలకు యింటి అద్దె క్రింద 8 రూపాయల 50 నయాపైసలనుంచి 10 రూపాయల 50 నయాపైసలవరకు వసూలు చేయవచ్చునన్నారు. ముఠరి గూడాలలో నివసించే వారికి పునరావాసం కల్పించుటకై పక్కాఇండ్లను నిర్మించాలన్న ఆదారానికి స్వస్తిచెప్పి వారికి అందుబాటులోవున్న ఖాళీ నివేశనస్థలాలను చూపి నామమాత్రపు ఇండ్లునిర్మించి వారివద్ద బాడుగక్రింద నెలకు 5నుంచి 7 రూపాయలు వసూలు చేయవచ్చునని పేర్కొంటూ జనసమ్మర్దంగల నగరాలలో యీ పథకాల క్రింద నిర్మించే యిండ్లు పక్కాయిండ్లుగానే వుండాలని కేంద్రమంత్రి శ్రీ గోపాలరెడ్డి చెప్పారు.

బస్తీలలో ప్రతుకుతెరువు కొరకు పల్లెలనుంచివచ్చి నివసిస్తున్న ప్రజలకు కనీసం ముఠరిగూడెములలో నిర్మించే యిండ్లలోనైనా తలదాచుకొనుటకు వసతి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

గోష్ఠిని ప్రారంభించుటకు ముందు కేంద్రమంత్రి డా॥ రెడ్డి భారత సేవక్ సమాజ్ సంస్థానికి అపారమైన సేవ చేయుట ముదావహమనిచెప్పి యీ సంస్థ యితర స్వచ్ఛంద సేవాసంస్థల సహకారాన్నికూడ తీసుకొని సంఘ సేవ చేయుటకై పూనుకోవాలని హితవు చెప్పారు.

రాష్ట్ర స్థానిక స్వపరిపాలనశాఖ మంత్రి శ్రీమందుముల నరసింగరావు తమ అధ్యక్ష ప్రసంగంలో ముఠరివాడల నిర్మూలనను జాతీయ సమస్యగా గుర్తించాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ముఠరివాడల నిర్మూలన సమస్య వెంటనే పరిష్కరించని పక్షంలో దానివల్ల సమాజ పరిస్థితులు పెడత్రోవపట్టే ప్రమాదమున్నదని ఆయన అన్నారు.

రాష్ట్రమంత్రి శ్రీ యం. నరసింగరావు యీ సమస్య జటిలముగా రూపొందుతోందనిచెప్పి నగరాలలో ముఠరివాడలు ఒక అంతర్భాగంగా తయారయ్యాయని చెబుతూ ఉదాహరణకు హైద్రాబాదులాంటి పెద్ద నగరంలో జనాభాలో నాలుగోవంతు ముఠరి ప్రాంతాలలో కాపురముంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం స్థానిక సంస్థలు మొదలైనవి చేస్తున్న కృషివల్లనే యీ సమస్య పరిష్కారం కాదని యిది తొలగిపోవాలంటే చిన్నతరహాకు చెందిన యిండ్ల బాడుగలు అందుబాటులోకి రావాలని యిప్పుడని తలకుమించి వున్నాయన్న మాట యథార్థమని ఆయన చెప్పారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో యీ రాష్ట్రమందు ముఠరివాడల నిర్మూలన కార్యక్రమాల అమలునకై యెక్కువ మొత్తాలు కేటాయించబడ్డాయన్న అంశాన్ని వెల్లడిస్తూ యీ ప్రాంతాలలోవుండే వారు ఆరోగ్య వాతావరణంలో నివసించడానికి యీ సందర్భంలో తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ముఠరివాడల నిర్మూలన పథకాలు అమలు జరపటంపూర్తికానిదే సాధ్యం కాదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

హైద్రాబాదు మేయర్ శ్రీ రామమూర్తినాయుడు గోష్ఠిలో పాల్గొనవచ్చిన అతిథులకు, ప్రతినిధులకు స్వాగతం చెబుతూ ముఠరి ప్రాంతాల నిర్మూలన సమస్యకు అత్యంత ప్రాధాన్యమిచ్చి ముందు పరిశీలించవలసిన అంశంగా దానిని గుర్తించాలన్నారు. ముఠరి గూడెముల నిర్మూలన, వాటి అభివృద్ధి కార్యక్రమాలు రెండూ సక్రమంగా, సమన్వయ మార్గాన అమలుజరగాలన్న అభిప్రాయాన్ని ఆయన తెలియచేశారు.

భారత సేవక్ సమాజ్ తెలంగాణ శాఖ జాయింట్ కన్వీనర్ శ్రీ యం ఎస్. రాజలింగం యీ ప్రాంతములో సమాజ్ ఆధ్వర్యాన జరిగిన కృషిని సంక్షిప్తంగా వివరించారు.

తిరుపతిలో సంస్కృత విద్యాసంస్థ

ఈనెల 29 న ఉపరాష్ట్రపతిచే శంకుస్థాపన

బొంబాయి, డిసెం 17

సంస్కృతభాషా శాస్త్రాధ్యయనమును అభివృద్ధి పరచేందుకై తిరుపతిలో కేంద్ర సంస్కృతసంస్థ నెలకొల్పబడుతుందని భారత మాజీ ప్రధాన న్యాయాధిపతి శ్రీ ఎం. పతంజలి శాస్త్రి మొన్న యిక్కడ ప్రకటించారు.

డిసెంబర్ 29న ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ భవన శంకుస్థాపనజరుపుతారు.

యుథాంట్ లేఖకు సాలాజార్ జవాబు

భారతదేశం దురాక్రమణకు తలపడితేతప్ప శాంతి, భద్రతలకు భంగం కలిగించరట

లిస్బన్, డిసెంబర్ 17

భారతదేశంలోని తమ వలసల విషయంలో దురాక్రమణ జరిగితే తప్ప పోర్చుగల్ శాంతి భద్రతలకు భంగకరంగా యేచర్యనీతీసుకోదని పోర్చుగీసు ప్రధాని సాలాజార్ సమితి ప్రధాన కార్యదర్శికి ఒక సందేశమంపారు.

సమితి ప్రధాన కార్యదర్శి యుథాంట్ యీ మధ్యవచ్చిన లేఖకు సమాధానమిస్తూ భారతదేశాన్ని రెచ్చగొట్టుటగాని, భారతదేశం రెచ్చగొడితే జవాబిచ్చుటగాని జరుగగూడదనిపోర్చుగీసు సైనికులు కాదేశాలివ్వబడినట్లు తెలిపారు.

"భారతప్రభుత్వం పోర్చుగీసులు రెచ్చగొట్టు చర్యలకు దిగారని ఆరోపించింది. కాని పోర్చుగీసుఆరోపణను అంగీకరించలేదు. గోవాసరిహద్దు పరిస్థితుల పరిశీలనకు అంతర్జాతీయ పరిశీలకుల నంపాలను ప్రతిపాదనను భారతదేశం త్రోసివేసింది. సరిహద్దు సమస్యలను చర్చలద్వారా పరిష్కరించుకొనుటకు పోర్చుగీసు యింకా సుముఖంగానేవుంది. భారతదేశ భద్రతకు భంగకరంగా పోర్చుగీసు వలసలు వినియోగింపబడవను హామీని యిచ్చుటకుగూడ పోర్చుగీసు ప్రభుత్వం సిద్ధంగావుంది. భారతదేశంఅంగీకరిస్తే సంప్రదింపులకు దిగవచ్చు" అని సాలాజార్ తనజవాబులో పేర్కొన్నారు.

యుథాంట్ వ్రాసినలేఖలో శాంతి భద్రతలకు భంగకరమైనచర్యలకు దిగకూడదని, అన్నివిషయాలను సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవాలని అట్టిసంప్రదింపులు సమితిచార్టర్ ప్రకారం జరుగాలని కోరబడింది. అట్టి లేఖ ప్రధాని శ్రీ నెహ్రూకుకూడ అందబడింది.

ఇది యిలా వుండగా పోర్చుగీసు రాజధానిలో నిన్న మంత్రివర్గ స్థాయిలోను రాయబార వర్గాలలోను చలనం జాగానేవుండింది. గోవా, తదితర విదేశీ పోర్చుగీసు రాయబార వర్గాలతో సంప్రదింపులు హెచ్చింపబడినవి గోవాలో సైన్యం సిద్ధంగా వుంచబడింది.

సత్యాన్వేషణే నిజమైన మతం

డా॥ రాధాకృష్ణన్ ఉద్బోధ

బారేలి, డిసెంబర్ 17

సత్యాన్వేషణ, ప్రేమ ప్రవర్తన, ఆత్మజ్ఞానము పొందుట నిజమైన మతమని ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ అన్నారు.

నిన్న ఇచ్చుటకీ శే, ఫిరోజ్ గాంధీ డిగ్రీ కళాశాలలో స్మారక చిహ్నాన్ని నెలకొల్పుతూ మనము అంతరాత్మ ప్రబోధానికి భిన్నముగా యెన్నోపనులను చేస్తుంటామని, భౌతిక విషయములపై మోజు ప్రబలినందున అంతరాత్మ అంధత్వాన్ని పొందిందని, నేటి విద్యావిధానం సంకుచిత భావాలకు నిలయమై విద్యార్థుల్లో అన్వేషణా ఆసక్తి సన్నగిల్లి తేస్తుందని డా॥ రాధాకృష్ణన్ అన్నారు.

ఫిరోజ్ గాంధీ తలపెట్టిన కార్యసాధనలో సంపూర్ణంగా నిమగ్నులయేవారని, అట్టి నిమగ్నత, ఏకాగ్రత ఆయన కొక విశిష్ట స్థానాన్ని ఆపాదించినవని, ప్రజాసేవకు ఆయన ప్రాణాలంకితం చేశారని ఉపరాష్ట్రపతి చెప్పారు.

శ్రీ కె. డి. మాలవీయ, శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ సి. బి. గుప్తగారలు కూడా యీ సందర్భమున ఉపన్యసిస్తూ ఫిరోజ్‌గాంధీ వ్యక్తిత్వాన్ని మిక్కిలి కొనియాడారు.

బి.డి.ఓ. లకు గెజిటెడ్ ఆఫీసర్ల హోదా

ఈనెల నుంచి

హైద్రాబాద్, డిసెం 17

రాష్ట్రంలోని బ్లాక్ అభివృద్ధిశాఖ అధికారుల పదవులు గెజిటెడ్‌స్థాయికి ఈ నెల 1 నుంచి పెంపుచేయబడినది ఈశాఖలో పనిచేయు అధికారులు పై తేదీనుంచి గెజిటెడు అధికారులుగా పరిగణించబడుతారు.

బట్టల మిల్లులకు శక్తి

మిల్లులు నడిచేందుకూ, హెచ్చుపుతోన్న బట్టల మిల్లుల అవసరాలకు సరిపడేందుకూ విశ్వసనీయమైన శక్తి మూలము.

జ్యోతి వారు మిల్లులలోని ప్రతియొక్క మిషను ప్రత్యేక అవసరాలకు సరిపోయే టట్లు టెక్స్‌టైల్ మోటర్లను నిర్మిస్తున్నారు.

జ్యోతి టెక్స్‌టైల్ మోటర్ల ప్రత్యేకతలు:
. మిషన్‌యొక్క పనికి సరిపోయే టార్క్-స్పీడ్ ప్రత్యేకతలు . గట్టి, సుదృఢమైన నిర్మాణం . సంపూర్ణంగా కప్పివేయు ప్రేము . డైకాస్ట్ రోటరు . లియరింగుల కొరకు ప్రత్యేకమైన "బ్రిడ్జి-స్వీవ్" ఏర్పాట్లు

Quality is our Creed

జ్యోతి కాలర్-ఎమాగ్ లిమిటెడ్
బరోడా-3

డిస్ట్రిబ్యూటర్స్: ఇండియన్ కమర్షియల్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, 141, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. ఫోన్: 72828.

ఎలిజబెత్ విల్లికి షాంబే తిరిగిరాక

తన భవనంలోనే ఉంటూ సైన్యాల నడుపుతున్నాడట

ఎలిజబెత్‌విల్లి, డిసెంబర్ 17

గత రాత్రి షాంబే ఎలిజబెత్‌విల్లికి తిరిగి వచ్చాడు తన భవనంనుండి టెలిఫోన్‌లో మాట్లాడుతూ తనే స్వయంగా కటాంగా సైన్యాలనడుపుతున్నానని తెలిపాడు.

రాయిటర్ విలేఖరికి షాంబే తాను ఎలిజబెత్‌విల్లి వదలివెళ్ళనని తెలిపాడు.

కటాంగా రాజధాని ఎలిజబెత్‌విల్లిలో ప్రధాన భాగాల పతనానికి మూడు రోజుల ముందు నుండి షాంబే యుద్ధ విరమణకు ప్రయత్నించినా సమితి సైనికవర్గాలు ఆతనికి అడ్డుతగిలాయని, ఇప్పుడు కాంగో కేంద్రప్రభుత్వ ఆదేశాన్ని పాటించడం వినా ఆతనికి వేరే గత్యంతరం లేదని భావింపబడుతున్నది.

కటాంగా దళాలకు ఉత్తర రొడేషియానుండి ఆయుధాలు, మందుగుండు సామగ్రి అందుతున్నదని తెలుస్తున్నది. కటాంగాలో పరిస్థితిని అదుపు చేయడానికి సమితికి ఇంకా 6 వేల సైన్యం అవసరమని సమితి ప్రతినిధి ఒకరు తెలిపారు. తేలికరకపు టాంకులు, ఫిరంగులు సంపవలసినదిగా సమితి సభ్య దేశాలు కొన్ని కోరబడినాయట. కాంగోకై సమితి 20 వేల సైన్యాన్ని సమీకరించదలుస్తున్నదట.

ఎలిజబెత్‌విల్లి నగరానికి వెలుపలగల పాత విమానాశ్రయం సమీపములో గల లిడో హోటల్ వద్ద జరిగిన ఘర్షణలో నలుగురు ఇథోపియన్ సైనికులు మరణించారు, ఐదుగురు గాయపడినారు. కటాంగా కిరాయి సైనికులు ఐదుగురు చచ్చారు.

మూడవ ప్రణాళికలో - పశు, మత్స్య సంపద అభివృద్ధికి పథకాలు

శ్రీ పిడతల రంగారెడ్డి
(ప్రణాళికా సమాచార శాఖల మంత్రి)

యాంత్రిక ప్రక్రియలు లేని భారతీయ వ్యవసాయిక వ్యవస్థలో పశు సంతతి ప్రాధాన్యం గురించి ఎంత చెప్పినను తక్కువే. ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో పశువులను అధికంగా పాలకోసం మాత్రమే వినియోగించుకుంటారు. భారత దేశంలో పరిస్థితి వేరు.

మన దేశంలో సుమారు 15 కోట్ల 90 లక్షల ఎద్దులు, ఆవులు, 4 కోట్ల 50 లక్షల గేదలు, 3 కోట్ల 90 లక్షల గొర్రెలు, 5న్నర కోట్ల మేకలు, 9న్నర కోట్ల కోళ్ళు ఉన్నాయి. మన ప్రణాళికల్లోని సమగ్ర పశుసంపద వ్యవసాయ కార్యక్రమంలో పశుపోషణ ఒక భాగంగా ఎంచబడింది. మొదటి రెండు పంచవర్ష ప్రణాళికలలోను పశుపోషణకు రూ. 29 కోట్లు ఖర్చు చేయబడినవి. మొదటి ప్రణాళిక క్రింద 146 కీలక గ్రామ మండలాలు ఏర్పాటు చేయబడినాయి. రెండవ ప్రణాళిక క్రింద కొత్తగా 196 మండలాలు ఏర్పాటు అయినవి. పందొమ్మిదివందల అరవై చివరకు 670 కృత్రిమ సంతానోత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయబడినవి. రెండవ ప్రణాళిక చివరకు 2,000 పశువైద్యశాలలూ, డిస్పెన్సరీలు స్థాపించబడినవి.

మూడవ ప్రణాళికలో పశుపోషణకు రూ. 54 కోట్లు కేటాయించబడినవి. ఈ కాలంలో ప్రతి అభివృద్ధి మండలానికి కనీసం ఒక పశువుల ఆసుపత్రిలేదా డిస్పెన్సరీ అయినా ఉండగలదని భావించబడుతోంది. పారుడు వ్యాధి నిర్మూలన కార్యక్రమం క్రింద రెండవ ప్రణాళిక చివరకు 9 కోట్ల గోజాతి పశువులు, గేదలు, దున్నపోతులు సంరక్షణ పొందాయి. మూడవ ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాలలో 4 కోట్ల 10 లక్షల పశువులకు టీకాలు వేయబడతాయి. అంటే దేశంలోఉన్న అన్ని పశువులకూ టీకాలు వేసినట్లే.

గొర్రెలు, ఉన్ని అభివృద్ధి

దేశంలో గోజాతి, గేదలు తర్వాత గొర్రెలు ముఖ్యమైన పశువులు, ప్రస్తుతం మొత్తం ఉన్ని ఉత్పత్తి ఏడాదికి సుమారు 7 కోట్ల 20 లక్షల పౌన్లు ఉంది. ఇందులో సగంభాగం తివాచీ రకం. ఇది ఎగుమతి చేయబడుతున్నది. ఇది ఇలా ఉండగా దేశం దుస్తుల ఉన్నిని సుమారు 1 కోటి 0 లక్షల పౌన్లను దిగుమతి చేసుకుంటుంది. రెండవ ప్రణాళికలో కాలుసు గొర్రెల పెంపకపు క్షేత్రాలు స్థాపించబడినవి. ఈ క్షేత్రాలలో విదేశ జాతుల సంపర్కం వలన, దేశీయ జాతులలో మేలురకం వాటిని ఎన్నుకొనటంవలన మేలురకం పొట్టేళ్లు సృష్టి అవుతున్నాయి. శాస్త్రీయ జాతుల అభివృద్ధికై గొల్ల కాపరులకు మేలురకం పొట్టేళ్ళు సరఫరా చేయబడుతున్నాయి. మూడవ ప్రణాళిక ముగింపు నాటికి ఉన్ని ఉత్పత్తి సుమారు 9 కోట్ల పౌన్లకు పెరగవచ్చును.

కోళ్ళ పెంపకం

కోళ్ళ పెంపకం అవటానికి లఘు పరిశ్రమలే కాని వ్యవసాయదారుడికీ, గ్రామీణ జనాభాలో చాలా వర్గాలకూ, ఎంతో లాభదాయకమైన వ్యాపారం తీరిక సమయాలలో పని కల్పిస్తూ యీ పరిశ్రమ ఆదాయాన్ని పెంపొందిస్తుంది. రెండవ ప్రణాళిక కాలంలో అయిదు ప్రాంతీయ కోళ్ళ క్షేత్రాలు, 269 కోళ్ళ విస్తరణ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. మూడవ ప్రణాళికలో 60 రాష్ట్ర కోళ్ళ క్షేత్రాలు అభివృద్ధి చేయడం జరుగుతుంది. కొత్తగా మూడు ప్రాంతీయ కోళ్ళ క్షేత్రాలు, 50 విస్తరణ-అభివృద్ధి కేంద్రాలు తెరవబడుతాయి.

పాడి పరిశ్రమ, పాల సరఫరా

ఈ పథకాలకు మొదటి రెండు ప్రణాళికల్లోనూ రూ. 25.3 కోట్లు కేటాయించబడినవి. రెండవ ప్రణాళికా కాలంలో రూ. 28 పాల సరఫరా పథకాలు చేపట్టబడినవి. రెండు పాల పదార్థాల ఫ్యాక్టరీలూ అమృత్‌సర్, రాజకోటలలో మూడు గ్రామీణ మిగడ యంత్రశాలలూ బారూని, అలీగర్, జునాగఢ్‌ల్లో యీ కాలంలో నెలకొల్పబడినవి. 1958-59 చివరకు దేశంలో 2,257 సహకార పాల సరఫరా సంఘాలూ 77 పాల సరఫరా సమాఖ్యలూ ఉన్నట్లు అంచనా వేయబడింది.

మూడవ ప్రణాళికా కాలంలో ఒక లక్షకు మించి జనాభావున్న నగరాలలోనూ కొత్త పారిశ్రామిక బస్తీలలోనూ 55 కొత్త పాల సరఫరా పథకాలు ప్రారంభించాలని ఉద్దేశించబడింది. కాలుసు పాల పదార్థాల ఫ్యాక్టరీలూ, ఎనిమిది మిగడ యంత్రశాలలూకూడా నెలకొల్పడానికి ఉద్దేశించబడింది. మూడవ ప్రణాళికలో పాడి పరిశ్రమకు రూ. 36 కోట్లు కేటాయించబడినవి.

మత్స్య పరిశ్రమ

మత్స్య పరిశ్రమాభివృద్ధికి మొదటి రెండు ప్రణాళికల్లోనూ రూ. 11.8 కోట్లు ఖర్చు చేయబడినవి. ప్రణాళికలలో అమలుపరిచిన వివిధ చర్యల వల్ల చేపల ఉత్పత్తి 1951 లో ఉన్న ఏడు లక్షల టన్నులనుండి 1961 కి 14 లక్షల టన్నులవరకు పెరిగింది.

మూడవ ప్రణాళిక కాలంలో మరపడవల కార్యక్రమం విస్తరించబడుతుంది. మత్స్య పరిశ్రమ రేవుల బెర్తింగ్ వసతుల అభివృద్ధి విషయంలో కృషి జరుగుతుంది. దూర ప్రాంతాలకు చేపలను రవాణా చేసేందుకుగాను రెఫ్రిజి రేటర్లువున్న రైలుపెట్టెలను, ఇన్సులేటెడ్ కోడ్డు ట్రక్కు ట్రాక్కులను ఏర్పాటుచేయటం జరుగుతుంది. మత్స్య పరిశ్రమాభివృద్ధికి మూడవ ప్రణాళికలో రూ. 29 కోట్లు కేటాయించబడినవి. ఈ కాలంలో ఉత్పత్తి 14 లక్షల టన్నులనుండి 18 లక్షల టన్నులకు పెరుగుతుందని అంచనా.

మన రాష్ట్రంలో

ఆంధ్రప్రదేశ్‌లో ఎద్దులు, ఆవులు కలిపి 1న్నర కోట్లు, గేదలు, 60 లక్షలు. గొర్రెలు, మేకలుకలిసి 1 కోటి 20 లక్షలు, కోళ్లు 1న్నర కోట్లు ఉన్నాయి.

ప్రకృతి సిద్ధమైన అరణ్యాలలో గడ్డి మైదానాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చాలా కాలంనుండి మేలైన పశుజాతులకు ప్రసిద్ధి చెందింది. ఒంగోలుజాతి ఎద్దులకు ప్రపంచ ప్రఖ్యాతి లభించింది. మాల్వి, కృష్ణలోయ జాతికి చెందిన పశువులు తెలంగాణా ప్రాంతంలో సుప్రసిద్ధములు. ఎక్కువగా లంబాడీ ప్రజలు పెంచే హనుమకొండ లేక మర్వాడా జాతి పశువులు పాడికి ప్రసిద్ధి చెందినవి. అందం, పొందిక కావాలంటే అమృత మహల్ జాతి ఎద్దులు చెప్పుకోదగినవి. ఇవి ఎక్కువ బరువుకూడా మోయగలవు. పోతే గేదలలో ముర్రాజాతి గేదలు మేలైనవి. ఈ వివిధ జాతుల పశు సంతతి సంరక్షణ, పోషణ, అభివృద్ధి మనకు ప్రధాన కర్తవ్యాలు. మారుమూల గ్రామాలలోకూడా పశువైద్య సౌకర్యాలు కల్పించడంద్వారా సర్వతోముఖ పశుజాతి అభివృద్ధిని సాధించడానికై రెండవ ప్రణాళికలో రూ. 342.67 లక్షలు ఖర్చుకాగల పథకాలు చేర్చబడినవి. ఈ కాలంలో రాష్ట్రంలో 51 పశు వైద్యశాలలను నెలకొల్పడం, 15 సంచార దళాలను స్థాపించడం. 104 ప్రథమ చికిత్సా కేంద్రాలను తెరవటం, 34 కీలక



ఒంగోలు ఎద్దు

గ్రామ కేంద్రాలు తెరవటం జరిగింది. తాము, మహానంది, చింతలదీవి, పలమనేరులలో ఉన్న ప్రభుత్వ పశుపోషణ క్షేత్రాలు అభివృద్ధిపరచబడినవి.

రాష్ట్రంలోని ఆవులు, గేదలలో చాలా భాగానికి పుష్టికరమైన గ్రాసం లేనందున వాటివల్ల మనకు కలిగే ప్రయోజనంకూడా పరిమితంగానే ఉంటున్నది. కోడె దూడలను, దున్నలను ఉత్పత్తి చేయటానికే వాటిని పెంచుతున్నారా అనిపిస్తుంది. భారత దేశంలో మేలుజాతి గేదలు ఆవుల నుండి పాల ఉత్పత్తి సగటున "ఈత"కు 1,5000 పౌన్లు. మామూలు పశువుల విషయంలో సగటున ఉత్పత్తి ఇందులో సగం ఉంటుందేమో. పశ్చిమ దేశాలలోని పశువుల పాల ఉత్పత్తి యీతకు మూడువేలనుండి నాలుగువేల పౌన్లవరకు ఉంటుంది. దీనినిబట్టి భారతదేశంలో పాడి పరిశ్రమను ఎంత దుస్థితిలో వున్నదో, తగిన శ్రద్ధలేక ఏ విధంగా నిరాదరణకు పాత్రమవుతున్నదో తెలుస్తుంది. అఖిలభారత వైద్య పరిశోధన సంస్థ నియమించిన బలవర్ధకాహార సలహా సంఘంవారు ఆహారంలో 10 పౌన్సుల పాలు ఉండాలని సిఫార్సు చేశారు. కాని మన రాష్ట్రంలో ప్రతి మనిషికి సగటున రోజుకు 5న్నర ఔన్సుల పాలు మాత్రమే లభిస్తున్నవి. అంటే కావలసిన దానిలో సుమారు సగమన్నమాట.

పాడిపశువులు, పాల సరఫరా అభివృద్ధికిగాను ద్వితీయ ప్రణాళికలో రూ. 64.99 లక్షలు కేటాయించబడినవి. విశాఖపట్నం, రాజేంద్రనగర్, కరీంనగరాలలో ఇప్పుడున్న డైరీ ఫారములను అభివృద్ధి చేయడం, హైదరాబాదు, విజయవాడలలో పాల సరఫరా సౌకర్యాలు ఎక్కువ చేయడం పశుగ్రాస క్షేత్రాల నిర్మాణం, పాల బోర్డు నిర్మాణం పాడి విషయాల సాంకేతిక శాస్త్రంలో అధికారులకు శిక్షణ, పాల సరఫరా సహకార సంఘాలను అభివృద్ధి చేయడం, పట్టణ ప్రాంతాలలో మరికొన్ని సహకార సంఘాల ఏర్పాటు మొదలగు వివిధ కార్యక్రమాలు ద్వితీయ ప్రణాళికలో చేర్చబడినవి. ఈ ప్రణాళిక పూర్తి అయ్యేనాటికి సహకార సంఘాల ద్వారా పాలఉత్పత్తి రోజుకు 10 వేల పడులు. అనేక దశాబ్దాలుగా మన దేశంలో పాడి పరిశ్రమయందు సరియైన శ్రద్ధ వహించబడం జరగడంలేదు. కాగా దీని సమగ్రాభివృద్ధి ఒకటి రెండు ప్రణాళికల కాలంలో జరిగే పనికాదు. పాల ఉత్పత్తిదార్ల పరిస్థితులను మెరుగుపరిచి పాల ఉత్పత్తిని ఇంకా యెక్కువచేయడమే మూడవ ప్రణాళిక ప్రధానోద్దేశం. మొదటి రెండు ప్రణాళికల కాలంలో జరిగిన కృషి ఇతోధికంగా కొనసాగించబడుతుంది. పాల ఉత్పత్తిదారులకూ వినియోగించే ప్రజలకూ అనుకూలమైన ధరలకు కల్తీలేని ఆరోగ్యకరమైన పాలను సరఫరా చేయడము ఇంకా మరికొన్ని ప్రదేశాలకుకూడా పాల సరఫరా పథకాలను విస్తరింపచేయడమూ మూడవ ప్రణాళిక లక్ష్యం.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పశువుల తర్వాత చేర్కొనదగినవి గొర్రెలు. భారతదేశమంతటిలోకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే గొర్రెలు ఎక్కువగా ఉన్నాయి. చదరపు మైలుకు సాంద్రతనుబట్టి లెక్కించినా మనరాష్ట్రమే అగ్రస్థానంలోఉంటుంది. మనరాష్ట్రంలోని గొర్రెల మొత్తం విలువ రూ. 17 కోట్లవరకు ఉంటుందనీ ఏటేటా వీటినుండి ఉన్ని, తోళ్ళు, మాంసం, ఎరువులు మొదలగునవి సుమారు రూ. 10 కోట్ల విలువవరకు లభిస్తున్నాయనీ అంచనా. గొర్రెల, ఉన్ని పరిశ్రమ మీద వేలాది వ్యాపారస్తులే కాకవెనుకబడిన జాతులకు చెందిన లక్షలాది వ్యవసాయదార్లు చేతివృత్తుల పనివారు జీవిస్తున్నారు. ఉన్ని పరిశ్రమను అభివృద్ధి చేయటానికి మన రాష్ట్రంలో చాలా అవకాశాలు ఉన్నాయి. పశుపోషణ శాఖవారు అనేక పథకాలను అమలుపరిచి వ్యవసాయదారులకు అధికాదాయం లభించే మార్గాలకొరకు ప్రయత్నాలు చేస్తున్నారు.

రాజస్థాన్‌కుచెందిన బికనేరి పొట్టేళ్ళను తెచ్చుకొని పెంచడం ద్వారా మన రాష్ట్రంలోని గొర్రెల నుండి ఉన్ని నాణ్యతను పెంచవచ్చునని పరిశోధనలవల్ల స్పష్టంగా ఋజువయింది. రాజేంద్రనగర్, పెనుగొండ క్షేత్రాలలో బికనేరి గొర్రెల పెంపకం కార్యక్రమాన్ని ప్రభుత్వ పశుపోషణ శాఖవారు ప్రారంభించారు. అంతేకాక రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో 22 గొర్రెలు ఉన్ని ఉత్పత్తి కేంద్రాల స్థాపనకుకూడా చర్యలు తీసుకుంటున్నారు.

మేలుజాతి గొర్రెల ఎన్నిక, పనికిరాని వాటి ఏరివేత చాలా జాగ్రత్తగా శాస్త్రీయపద్ధతిలో జరుగవలసి ఉంటుంది. గొర్రెల పెంపకంలోనూ నిర్వహణలోనూ అభివృద్ధికరమైన నూతన విధానాలను ప్రచారం చేయటానికి, ఉన్ని తీయడంలో కొత్త పద్ధతులను ప్రదర్శించటానికి గొర్రెల తూకం పెంచి వాటి ఉత్పత్తి శక్తిని అధికం చేయటానికి ఆంధ్రప్రాంతంలో 7 గొర్రెల ఉన్ని ఉత్పత్తి ప్రదర్శన క్షేత్రాలు నెలకొల్పబడినవి. ఇటువంటి 5 కేంద్రాలు తెలంగాణాలో కూడా రెండవ ప్రణాళికా కాలంలో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోబడ్డవి. రెండవ ప్రణాళికా కాలంలో పరిశోధనకూ పరిశ్రమ అభివృద్ధికీ అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు కల్పించబడ్డాయి. వీటి ఆధారంతో మూడవ ప్రణాళికా కాలంలో గొర్రెలు ఉన్ని అభివృద్ధి కార్యక్రమం ఇతోధికంగా నిర్వహించబడుతుంది.

ఆంధ్రప్రదేశ్ సముద్రతీర ప్రాంతాలలో ఇతర నదులు, సరస్సులు మొదలైనవాటిలో చేపలు పుష్కలముగా లభిస్తాయి. చేపల పరిశ్రమ అభివృద్ధికై రెండవ ప్రణాళికలో రూ. 70.28 లక్షలు కేటాయించారు. రెండవ ప్రణాళిక మొదటి నాలుగు సంవత్సరాలలో 70 యాంత్రిక నావలను కొనటం, తగ్గింపు ధరలకు 30,024 పౌండ్ల వలలను జాలర్లకు లభించజేయడం, 80 మంది జాలర్లకు నవీన పద్ధతులలో శిక్షణ ఇవ్వడం, చేపలను నిల్వ చేయడానికై హైదరాబాదు నిజాంసాగర్‌లలో శీతల గిడ్డంగులను నిర్మించడం, ఉత్పత్తి కేంద్రాలనుండి వినియోగ కేంద్రాలకు చేపల రవాణాకై 7 వ్యానులు కొనడం జరిగింది.

మూడవ ప్రణాళికలో పశుపోషణ పథకాలకు రూ. 385 లక్షలు కేటాయించబడినవి. దీనిలో యీ సంవత్సరము రూ. 54.07 లక్షలు ఖర్చవుతవి. పాడి పరిశ్రమ, పాల సరఫరాకు రూ. 296 లక్షలు కేటాయించారు. ఇందులో 1961-62లో ఖర్చు చేసేది రూ. 49.50 లక్షలు. మత్స్యపరిశ్రమ మొత్తం కేటాయింపు రూ. 115 లక్షలు. ఇందులో ఈయేడు ఖర్చు అయ్యేది రూ. 19.13 లక్షలు.

స్థాపితం 1920
రెడ్డి అండ్ కో
రిజిస్టర్డ్
గోపాలపురం, తూ॥గో॥ జిల్లా
కుష్ఠు బాధ్ మేహవాత
వగైరా చర్మ, సుఖ, స్త్రీల కుసుమ వ్యాధులకు గ్యారంటీ చికిత్స
కేటలాగు సలహా ఉచితము.
మా బ్రాంచి ఆఫీసు: 3560. కింగ్స్‌వే, సికింద్రాబాద్.

శాస్త్ర విజ్ఞానం- పారిశ్రామిక పరిశోధన

ఇ. ఆర్. పియోర్
[రిసెర్చి ఇంజనీరింగ్ ఇంటర్నేషనల్ బిజినెస్ మెషీన్స్ కార్పొరేషన్]

గత 25 సంవత్సరాలలో పరిశ్రమలు, ప్రభుత్వం విజ్ఞాన శాస్త్ర ప్రాముఖ్యాన్ని గుర్తించిన కారణముగా గొప్ప మార్పులు వచ్చినవి.

1936వ సంవత్సరంలో అమెరికా ప్రభుత్వం శాస్త్ర సాంకేతిక రంగాలలో 19 కోట్ల రూపాయలకు సమానమైన ధనాన్ని వెచ్చించింది. అప్పట్లో 'నేషనల్ సైన్సు ఫౌండేషన్ గానీ' అణుశక్తి కమిషను గానీ లేవు. 1961 ఆర్థిక సంవత్సరంలో అమెరికా పరిశోధన, అభివృద్ధి రంగాలలో 3800 కోట్ల రూపాయలదాకా ఖర్చు పెట్టుతుంది. 1936-1961 సంవత్సరాలమధ్య అమెరికన్ పరిశ్రమలు వార్షిక పరిశోధనకు పెట్టుబడులను 95 కోట్ల రూపాయల నుంచి 2375 కోట్లదాకా పెంచుకోగలిగినవి.

శాస్త్ర-సాంకేతిక రంగాలకువెచ్చించిన సొమ్ము విషయం అట్లా ఉంది. 1936-1961 సంవత్సరాల మధ్య వచ్చిన సాంఘిక, సాంస్కృతిక మార్పుల దృష్ట్యా ఆలోచిస్తే, ప్రశంసాత్మకమైన ప్రగతి సాధించినట్లు బోధపడగలదు.

1936 లోనే రసాయన పరిశ్రమలలో పిహెచ్. డి, పట్టభద్రుల గిరాకీ పెరిగిపోయింది. కాగా 1961 లో ఒక్క పదార్థ విజ్ఞాన శాస్త్రంలోనే ప్రభుత్వం పరిశ్రమలకు అటువంటి పట్టభద్రులు 300 మంది అందుబాటులో ఉన్నారు. ఇంకా కెమిస్టులు, గణితశాస్త్రజ్ఞులు, జీవశాస్త్రజ్ఞులు, మనస్తత్వవేత్తలు, జీవఖగోళ శాస్త్రజ్ఞులకు అపారమైన అవకాశాలున్నవి.

పరిశ్రమల్లోనూ, ప్రభుత్వములోనూ ఎప్పుడూ పనివాళ్ళ ఇబ్బందిరాలేదు. పరిశోధనలు సాగించే విషయంలో ఫెడరల్- ప్రయోగశాలల మధ్యనూ, ప్రభుత్వం విద్యా సంస్థల మధ్యనూ వ్యత్యాసం లేకుండా కృషి జరిగింది.

పరిశ్రమలు నూతన ప్రతిపత్తి సంతరించుకొన్నవి. ఎలెక్ట్రానిక్స్, సమాచార సేకరణ, ఏరో డైనమిక్స్, ఔషధ రసాయన శాస్త్రం, పాలిమర్ సంయోగంవంటి రంగాలలో పరిశ్రమలు యూనివర్సిటీలలో జరుపబడుతున్నమాదిరిగానే అత్యధిక శ్రద్ధతో కృషి సాగించినవి. ఉత్తమోత్తమమైన పారిశ్రామిక లెబొరేటరీలలో నూతన విషయాల సాధనాసక్తితో కృషి చేశారు. అంతకు ముందు అటువంటి శ్రద్ధ, కృషి విశ్వవిద్యాలయాలలోనే కనుపించేది.

దీని అర్థం పరిశ్రమలు, విశ్వవిద్యాలయాలు ఒకటేనని కాదు. యువకులకు శిక్షణలో ఇప్పటికీ విశ్వవిద్యాలయాలు సాటిలేని బాధ్యత తీసుకొంటూ, ఒక తరంనుంచి మరో తరంవారికి విజ్ఞానాన్ని అందజేస్తున్నవి. పరిశోధన శాస్త్రవేత్తల వలెనే యూనివర్సిటీ అధ్యాపకులుకూడా స్వేచ్ఛగా ప్రకృతిని పరిశీలించటం, లాభనష్టాలతో ప్రమేయం లేకుండా ప్రకృతిని అన్ని కోణాలనుంచీ శల్యపరీక్ష చేయడంవంటి మహత్కార్యాలను నిర్వహిస్తున్నారు.

కాగా పారిశ్రామిక లెబొరేటరీలు పరిమితమైన - అనగా అఖిల అమెరికన్ పారిశ్రామిక వ్యవస్థను అత్యధిక శక్తిమంతంగా నిర్మించే భూమికను నిర్వహిస్తున్నది. పారిశ్రామికోత్పత్తి వస్తువులకు గిరాకీ ఎట్లా వస్తుందో, మార్కెట్లను ఎలా సృష్టించాలో చూడటం పారిశ్రామిక పరిశోధన మూల బాధ్యత. ఈ బాధ్యత నిర్వహించటంలో కర్మాగారములో సాధించబడే సాంకేతిక విజయాలు పాముఖ్యాన్ని వహిస్తున్నవి.

ప్రకృతి సంపదలను గురించి తుచ్ఛముగా తెలుసుకొనినదే ముఖ్యమైన సాంకేతిక విజయాలు సాధ్యం కావని గత దశాబ్దాల గుణపాఠాలు తెలుపుతున్నవి. నైలాన్ బొగ్గు, వాయువు నీటితో తయారు చేయబడిందని చెబుతున్నారు. ఈ మూలవస్తువులతో నైలాన్ తయారు చేసినవారికి బహుమతి ఇవ్వబడుతుందని, ఒకప్పుడు 19వ శతాబ్దంలో ప్రకటించిఉన్నా అప్పటి రసాయన శాస్త్రవేత్తలకు అది సాధ్యమో, కాదో చెప్పటం కష్టం.

ఇ. ఐ. డుపాంట్ డి నిమోర్స్ అనే ఒక సుప్రసిద్ధ పారిశ్రామిక సంస్థ రసాయన శాస్త్రవేత్త వాలెస్ కెరోదర్స్ తన పూర్వీకులు తరతరాలుగా సంపాదించిన రసాయన విజ్ఞానానికి తన నిశిత దృష్టిని మేధస్సును జోడించి యీ విషయములో మహత్తర కృషి చేశారు. ఒక మార్గము సూచించాడు. దాని ఆధారంగా తర్వాత కెమిస్టులు కృత్రిమ దారాన్ని చేశారు.

శాస్త్ర పరిశోధన రంగంలో ట్రాన్సిస్టర్ సృష్టి మరొక అద్భుత విజయం. రెండవ ప్రపంచ యుద్ధము సమాప్తమైన వెంటనే పలువురు పారిశ్రామిక విశ్వవిద్యాలయాల సైంటిస్టులు, వాక్యూమ్ ట్యూబ్ స్థానే మరొక గట్టి సాధనం తయారు చేయవచ్చుననే అభిప్రాయానికి వచ్చారు. ఈ విషయంలో తొలి విజయము పొందినవారు బెల్ టెలిఫోన్ లేబొరేటరీలకు చెందిన జాన్ బార్డీన్, వాల్టర్ బ్రేటెయిన్. 1956లో బార్డీన్, బ్రేటెయిన్ మరొక సహచర శాస్త్రజ్ఞుడు విలియం షాక్లీ లకు ట్రాన్సిస్టర్ నిర్మాణ సూత్రాన్ని కనిపెట్టినందుకు పదార్థ విజ్ఞాన శాస్త్రంలో నోబెల్ బహుమతి ఇవ్వబడింది. 1960లో అమెరికన్ కంపెనీలు 142 కోట్ల 50 లక్షల రూపాయల కిమ్మత్తు చేయగల 12,80,00000 ట్రాన్సిస్టర్లను ఉత్పత్తి చేసినవి.

నైలాన్, ట్రాన్సిస్టర్ సృష్టితో పారిశ్రామిక పరిశోధన పరాకాష్ఠ నందుకొన్నది. ఈ రెండింటిని ఉత్పత్తి చేయటానికి భారీ కంపెనీలు పూనుకోవాలి. వీటి ఉత్పత్తి వ్యాపార స్థాయిలో సాధ్యమౌతాదో నిర్ధారణ కావటానికి బృహత్తర పరిశోధన జరగాలి. అందుకు ఉత్తమ శాస్త్రవేత్తలను నియమించుకోవాలి. కాబట్టి యీ రెండూ పెద్ద వ్యయప్రయాసలతో కూడిన పనులే.

నైలాన్ ఉత్పత్తికి యంత్రాలను రూపొందించటానికీ, అమ్మకానికి తీసుకురావటానికీ డుపాంట్ కంపెనీకి 11 సంవత్సరాలు పట్టింది. 12 కోట్ల రూపాయలు ఖర్చయింది. 1948 లో ట్రాన్సిస్టర్ కనిపెట్టబడిన తర్వాత, బెల్ లేబొరేటరీలు దాని అభివృద్ధికి లక్షడాలర్లు ఖర్చు పెట్టినవి. 1956 లో వెస్ట్రన్ ఎలెక్ట్రిక్ కంపెనీ వ్యాపార స్థాయిలో ట్రాన్సిస్టర్లు ఉత్పత్తి ప్రారంభించింది.

అయితే, నైలాన్ ట్రాన్సిస్టర్ వంటివాటి విషయంలో ఒక విషయం జ్ఞాపకముంచుకోవాలి. ఇది కేవలము అమెరికన్ ఉపజ్ఞకు మాత్రమే నిదర్శనాలు కావు. శాస్త్ర విజ్ఞానము యావత్ప్రపంచానికీ చెందుతుంది. ఇతర దేశాలవారుకూడా వీటిని తయారు చేసుకోవచ్చు. తయారు చేసుకొంటున్నారుకూడా.

ఇందుకు ఒక నిదర్శనం: జపాన్ పదార్థ విజ్ఞాన శాస్త్రవేత్త. లియో ఇసాకీ టన్నెల్ డియోడ్ అనే ఒక గట్టి సాధనం కనిపెట్టారు. ఇది ట్రాన్సిస్టర్‌కంటేకూడా చిన్నది. దానికంటే వేగంగా పని చేయగలది. దీన్ని అభివృద్ధిపరచటానికీ, వ్యాపార స్థాయిలో ఉత్పత్తి చేయటానికి అమెరికాతో సహా 6దేశాలలో పరిశోధన కృషి ముమ్మరంగా సాగుతున్నది. దీనికి ఉజ్జ్వల భవిష్యత్తు ఉన్నట్లు తోస్తున్నది.

మానవ ప్రయోజనాలను ప్రకృతిని అన్నివిధాలా వినియోగించుకొనటానికి బృహత్ప్రయత్నాలు జరుగుతున్న యీ కాలంలో పరిశ్రమలలో, ప్రభుత్వ రంగాలలో శాస్త్ర విజ్ఞానం ముఖ్య భూమిక నిర్వహిస్తుంది. ఈ విషయములో ప్రపంచ వ్యాప్తంగా ఆసంఖ్యాకంగా శాస్త్రవేత్తలు కలిసి కృషి జరుపుతున్న కారణంగా భవిష్యత్తు ఉజ్జ్వలముగా ఉంటుందనటములో సందేహం లేదు.

మానవ ప్రయోజనాలు సాధించటానికి ప్రపంచ దేశాలు ప్రకృతి అన్వేషణలో ప్రకృతి సంపదల సద్వినియోగంలో ఒకదానికంటే ఒకటి ముమ్మరంకు పురోగమిస్తున్నది కాబట్టి- ఈ అంతర్జాతీయ పోటీలో మానవకోటికి ప్రమాదాలు తెచ్చే సమస్యలు అధిగమించబడగలవని ఆశించవచ్చును.

("ఇన్ఫర్మేషన్ ఎక్స్‌ప్లోజన్"
(గంధకర్త సౌజన్యంతో)

భారత నౌకాదళ పాటవం పెరుగుదల

భారత నౌకాదళంలో తొలి విమాన వాహక నౌక ఐ. ఎన్. ఎస్. "విక్రాంత్" చేరడంతో భారత నౌకాదళం పాటవం పెరిగింది. గత సంవత్సరంలో నౌకాదళాభివృద్ధిలో యిది ఒక మైలురాయి. "భారత నౌకాదళానికీ, రక్షణ దళాలకూ యిది గొప్ప ప్రాముఖ్యంగల రోజు" అని ప్రధానమంత్రి యీ నౌకకు బొంబాయిలో స్వాగతం చెబుతూ నవంబరు 3వ తేదీన అన్నారు. ఆయన ఆశించినట్లు యీనౌక దేశరక్షణకు ఎక్కువ తోడ్పడగలదు. నౌకాదళం సమర్థంగా పనిచేయగలగడానికి వైమానిక కాంగం కూడా అత్యవసరమే.

నిజానికి నౌకాదళంలో వైమానిక కాంగాన్ని అభివృద్ధిచేసే కృషి గత మార్చిలోనే ఇంగ్లండులో విక్రాంత్ నౌకలో పనికి ప్రారంభోత్సవం జరగడంతో ఆరంభమయింది. అది రెండు రకాలు. ఒకటి విమాన చోదకులూ, సాంకేతికులూవంటి నౌకా వైమానిక సిబ్బందికి తర్ఫీదు యివ్వడం. రెండవది ఈ నౌకనూ; విమానాన్నీ సంరక్షించేందుకు తగుసౌకర్యాలు కల్పించడం, ఈ రంగంలో మరికొన్ని యితర చర్యలనుకూడా తీసుకోవడమయింది. కోయంబత్తూరులో సెప్టెంబరులో ఐ-ఎన్-ఎస్ హంస అనే ఒక కొత్త నౌకా వైమానిక కేంద్రాన్ని నెలకొల్పారు. కొచ్చిన్‌లో ఐ.ఎన్.ఎస్ గరుడ అనే నౌకా వైమానిక కేంద్రములో ముఖ్యమైన వివిధ శాఖలను పటిష్టం చేశారు.

ఈ సంవత్సరంలో నౌకాదళంలో చేరిన మరో కొత్త నౌక ఐ-ఎన్-ఎస్ "బెట్వా" భారత నౌకాదళంకోసం యూనైటెడ్ కింగ్‌డమ్‌లో ప్రత్యేకంగా నిర్మించబడ్డ ఎనిమిది కొత్త ఫ్రిగేట్ నౌకలలో యిది ఆఖరిది.

ఈలోగా యుద్ధనౌకలను స్వదేశంలోనే నిర్మించే పథకాలూ ప్రణాళికల అమలు కార్యక్రమం సాగుతోంది. కేంద్ర ప్రభుత్వం నిరుడు స్వాధీనపరుచుకున్న మజగాన్ (బొంబాయి) రేవులోనూ గార్డెన్ రీచ్ వర్క్‌షాపు (కలకత్తా)లలోనూ రకరకాల నౌకలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వీటికితోడు కలకత్తాలోని ఒక ప్రైవేటు నౌకా నిర్మాణ కేంద్రములో ఐ-ఎన్-ఎస్ అభయ్ అనే నౌకను యీయేడు నిర్మించారు.

బొంబాయిలోని నౌకాదళ రేవు విస్తరణ కార్యక్రమం చురుకుగా సాగుతోంది. ఈ విమాన వాహక నౌక అక్కడికివచ్చి వుండడానికి వీలుగా ఆ రేవులను విస్తృతంచేశారు. అత్యంత ఆధునిక నౌకా సంపత్తి మన నౌకాదళం అవసరాలను తీర్చడానికి వీలుగా వివిధ పథకాలను నిర్వహిస్తున్నారు.

శిక్షణరంగంలో పురోగతి

శిక్షణ రంగంలో భారత నౌకాదళం మరింత పురోగతి సాధించింది. వివిధ శిక్షణ స్థావరాలలో వివిధ రంగాలలో నౌకా సిబ్బందికి ప్రత్యేక నైపుణ్యం లభించవచేసేందుకు ఆధునిక సౌకర్యాలు కల్పించాడు. ఇంతవరకూ కొచ్చిన్‌లోగల ఫెట్టీ ఆఫీసర్ల స్కూలును యీ యేడాది కాలికట్‌కు మార్చారు. దీనికి ఐ-ఎన్-ఎస్ "వరక్కల్" అని పేరు పెట్టారు.

నౌకా వైమానిక చోదకులకు మధ్యధరా సముద్రంలో యీవిమాన వాహక నౌకలో అవసరమైన వైమానిక శిక్షణ

నిర్బంధ విద్యా విధానంపై చర్చాగోష్ఠి

భీమదేవరపల్లిలో

భీమదేవరపల్లి, డిసెం 17

భీమదేవరపల్లి సమితి ఉపాధ్యాయ సంఘము పక్కెన తుమ్మెనపల్లి కేంద్రములో 9, 10 డిసెంబర్ 1961 తేదీలయందు నిర్బంధ విద్యా విధానముపై చర్చాగోష్ఠి జరుపబడినది. భీమదేవరపల్లి సమితి మరియు నాన్ బ్లాక్ పాఠశాలల నుండి ఎన్నుకోబడిన 40 మంది ఉపాధ్యాయులు చర్చాగోష్ఠియందు పాల్గొనిరి. ఈ గోష్ఠియందు పిల్లలను పాఠశాలలయందు చేర్చు ఉద్యమమును దృఢతరము గావించుట ప్రాథమిక విద్యా చట్టము 1961 లోని నియమావళి సెం. (20) శాసనసభల యొక్క ఆమోదమును పొంది అమలులోనికి వచ్చునట్లు చూచుట, అందరికి సమాన ప్రాతినిధ్యము

నేటి రాత్రి
న్యూ ప్రిన్సెస్ పిక్చర్స్
జిందగి ఔర్ ఖాబ్
దర్శకత్వం కథ
ఎస్. బెనర్జి, కమల్ అమోహి
సంగీతం:- దత్తారాం.
తా: మీనాకుమారి, రాజేందర్ కుమార్, జయంత్, ఆగ, నాజ, ప్రతిమా దేవి, జీవన్ కళ.
లిబర్టీ ప్రకాశ్
బషీర్ బాగ్. మంగల్ హాట్.
ఆటలు: 3-30, 6-30, 9-30.
మనోహర్ - సికింద్రాబాద్
ఆటలు: 6-30, 9-30
ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.
శ్రీ శాలాబీ పిక్చర్స్ విడుదల.

హోమియోపాథియాస్
సంపూర్ణ
రామాయణం
గేవాకలర్‌లో (హిందీ)
13 వ వారం
కృష్ణా
గుల్జార్ హౌజ్, హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00 9-30.
6 వ వారం:
సైదియా- బోరంగాబాద్.
నేటి నుండి:
నిటీ- రాయ్‌చూర్
తదుపరిసూర్యసుందర్ -ఖమ్మం
(తెలుగు చిత్రం)
చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

నేటి రాత్రి
వీనస్ పిక్చర్స్
పెళ్ళి కానుక
(తెలుగు)
తా: నాగేశ్వరరావు, వి. సరోజాదేవి, రేలంగి, గుమ్మడి, జగ్గయ్య, కృష్ణకుమారి, గిరిజ.
దర్శకత్వం: శ్రీధర్
రాజేశ్వర్
సికింద్రాబాద్
ఆటలు: 6.00, 9-30.
నవయుగ విడుదల.

నేటి నుండి గురువారం
21 వ తేదీ వరకు
ప్రతిరోజు
2-30 మ. ప్రత్యేక మ్యాటినీ
దొంగ దున్నారు జాగ్రత్త
తా: జగ్గయ్య, కాంతారావు, రేలంగి, రమణారెడ్డి, జగ్గయ్య, కృష్ణకుమారి, గిరిజ.
దర్శకత్వం: శ్రీధర్
రమణ టాకీస్
అంబర్‌పేట్ హైదరాబాద్.

పశువ్యాధుల నిరోధానికి కొత్త పరిశోధనాలయం

ఎమ్స్, అయోవా డిసెంబర్ 17

అమెరికా వ్యవసాయ శాఖ ఎమ్స్ అయోవాలో ప్రారంభించిన పశువ్యాధుల పరిశోధనాలయం (నేషనల్ యానిమల్ డిసీజ్ లేబొరేటరీ) ప్రపంచంలో కల్లా అత్యాధునిక పరిశోధన సంస్థ. అమెరికా వ్యవసాయ శాఖ శాలూరు తదితర పరిశోధన సంస్థల నలెనే ఇదికూడా అమెరికా, ఇతర మిత్ర దేశాల వ్యవసాయాభి వృద్ధికి కొత్త ప్రయోజనాలు సాధించి పెట్ట గలదని భావించ బడుతున్నది.

7 కోట్ల 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ కేంద్రాన్ని అమెరికా వ్యవసాయశాఖ శాలూరు పరిశోధన విభాగం నిర్వహిస్తున్నది. పశువుల, కోళ్ల వ్యాధులపై ఈ కేంద్రంలో పరిశోధన జరుగుతుంది.

అమెరికాలో పశు వ్యాధుల వల్ల ఏటా పెంపకందార్లు గానీ, వినియోగదార్లుగానీ, 666 కోట్ల రూపాయలు నష్ట పడుతున్నారు. ఇతర దేశాలలో ఇంకా ఇంతకంటే జాస్తి నష్టం వస్తున్నది. ఈ లేబొరేటరీ అయోవా స్టేట్ యూనివర్సిటీ దావున 318-ఎకరాల స్థలంలో నిర్మించ బడినది. అయోవా స్టేట్ యూనివర్సిటీలోనే దేశ ప్రసిద్ధమైన వ్యవసాయ కళాశాల (లాండ్ గ్రాంట్ కాలేజీ) ఉన్నది. ఈ కళాశాలలోనే పశువ్యాధులనివారణకు, పశు సంపద అభివృద్ధికి వ్యవసాయాభి వృద్ధికి ఘనమైన కృషి జరిగింది.

ఈకొత్త పరిశోధనాలయంలో 7 పెద్ద భవనాలు 25 పొలం చావళ్ళు ఉన్నవి. ఇంకా విస్తరణకుమించి అవకాశాలున్నవి. ఈ కేంద్రంలో కార్యక్రమం ప్రారంభంలో 25 శాతం పని వ్యాధి నిర్ణయ విధానాలు రూపొందించటానికీ, పరీక్షలకు, పరిశోధన కార్యకలాపాలను క్రమబద్ధం చేసి పరికరాలను ప్రయోగించటానికీ, వినియోగిస్తారు. తతిమ్మా కాలాన్ని పరిశోధన కార్యకలాపాలకువినియోగిస్తారు. ఈకేంద్రంలో పనిచేసేవాళ్ళు సురక్షితంగా ఉండటానికీ, పరిశోధన ప్రాజెక్టులు కలుషితం కాకుండా చేయటానికీ, వ్యాధులను విస్తరింపజేసే సూక్ష్మజీవులు బయటికిపోకుండా చేయడానికి తగిన బందోబస్తు చేస్తున్నారు.

ఈ కేంద్రంలో ఇప్పుడు ఏర్పాటు చేసిన కార్యక్రమాలద్వారా పశువ్యాధుల పరిశోధనలో గొప్ప విజయాలు సాధ్య పడగలవని పశువ్యాధులలో అంతర్జాతీయ ప్రముఖులు చెబుతున్నారు. అయితే, ఈకేంద్రంలోజరిగే పరిశోధనా ఫలితాలు, వచ్చే దశాబ్దాలలోగా వైనా వినియోగానికి రాకపోవచ్చునని, వీరుభావిస్తున్నారు. అమెరికా కాంగ్రెసు సమకూర్చే నిధులతో నిర్మించిన భవనాలు, పరికరాలు ప్రపంచంలో కల్లా అత్యాధునికమైనవని చెప్పబడుచున్నది.

వ్యాధులు విస్తరిల్లడానికి కారణాలు, విస్తరిల్లే పద్ధతులు, వ్యాధి నిర్ణయ విధానాలు, నిరోధక పద్ధతులు నికిత్స, కోళ్ళ సహా పెంపుడు జంతువులకు సోకే అంటువ్యాధుల నిరోధం వగైరా విషయాలతో ప్రస్తుతం కేంద్రంలో పరిశీలనలు జరుగుతున్నవి. బాక్టీరియా ఫంగి, వైరస్, రికెట్‌సియా వ్యాధులను గురించి అంటు వ్యాధులుకానివాటి లక్షణాలను గురించి పరిశోధన జరుగుతున్నది. అమెరికా వ్యవసాయ శాఖ శాలూరు నేషనల్ డిసీజ్ కంట్రోల్, తదితర వ్యాధి నిరోధక కార్యక్రమాల నిర్వహణకుకూడా ఈ కేంద్రంలో అవసరమైన స్థానం, పరికరాలు కేటాయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇతర దేశాల సహకారం కూడా ఉంటుంది.

అమెరికా వ్యవసాయశాఖ పరిశోధన విభాగం, పశువుల ఆరోగ్య రక్షణకు ఏర్పాటు చేసిన పరిశోధనా కేంద్రంలో ఇది మూడవది. ఇటువంటి మరొక కేంద్రం న్యూయార్కు రాష్ట్రంలో ప్లమ్ ఐలాండ్‌లో ఉన్నది. దీని పేరు ప్లమ్ ఐలెండ్ యానిమల్ డిసీజ్ లేబొరేటరీ.

మూడవది బెల్స్‌విల్ (మేరీలాండ్) లోని అమెరికా వ్యవసాయ శాఖ పరిశోధన కేంద్రంలోని పాడుసిటికల్ రిసర్చి లేబొరేటరీ.

పశు వ్యాధుల అరికట్టే పరిశోధన ఫలితంగా మాంసం, పాలు, అన్నం, పన్నీ, కోళ్ళు, గ్రుడ్లు చౌకగా లభిస్తవి. తత్ఫలితంగా పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలను తీర్చటానికి తోడ్పడుతుంది. ఈ పరిశోధనల వల్ల పశువులనుంచి మనుషులకు సోకే వ్యాధులను కూడా నిరోధించ వచ్చును. 1975 నాటికి అమెరికా జనాభా 23 కోట్లదాకా పెరిగేటట్లయితే పశువుల పెంపకం 40 శాతం పెరగవలసి ఉంటుంది. జనాభా పెరుగుదల జాస్తి కానూ, ఆహార తక్కువకానూ ఉన్న దేశాలకు ఇటువంటి పరిశోధనా కార్యక్రమాల అవసరత అధికంగా ఉంటుంది.

ఢిల్లీ పారిశ్రామిక ప్రదర్శనంలో అమెరికా ప్రదర్శిస్తున్న యంత్రాలు

దిగుమతి లైసెన్సుంటే కావలసినవారు అక్కడే కొనవచ్చు

న్యూఢిల్లీ, డిసెంబర్ 17

ఢిల్లీ పారిశ్రామిక ప్రదర్శనంలో అమెరికన్ శాలలో ప్రదర్శిస్తున్న యంత్రాలలో ఏవయినా కావాలనుకొన్న వ్యాపారులు ఇండియా ప్రభుత్వపు దిగుమతి లైసెన్సు పొందితే ఉన్నట్లయితే వారు అక్కడే కొనుక్కోవచ్చును.

ఇండియా ప్రభుత్వం యంత్రాలను వినియోగించే వారికి మాత్రమే లైసెన్సులు ఇస్తామని స్పష్టం చేసింది.

అమెరికన్ శాలలో 20 లక్షల డాలర్లకు పైగా విలువచేసే యంత్రాలు ప్రదర్శించ బడుతున్నవి. వీటిలో ఒక పూర్తి యంత్రపరికరాల (టూల్ అండ్ డై) షాపు, ఇండస్ట్రియల్ హీట్ ట్రీటింగ్ పరికరాలు, క్లిప్పులు, స్ప్రింగులు వంటి తీగెవస్తువులు చేసే యంత్రాలు వగయిరాఉన్నవి.

రంగులు స్ప్రే చేసే పరికరాలు, వెల్డింగ్ సాధనాలు, ఇండస్ట్రియల్ లేబొరేటరీ టెస్టింగ్ సాధనాలు ఉన్నవి. ఇంకా భూమి త్రవ్వకయంత్రాలు (బుల్‌డోజర్లు, క్రాలర్లు) ఫోర్జింగ్ యంత్రాలయం, టైర్ రిట్రేడింగ్ యంత్రం, కారు ఇంజన్ మరమ్మతు, పునర్నిర్మాణం చేసే యంత్రాలు ప్లాస్టిక్ ఇంజక్షన్ మోల్డింగ్ యంత్రాలు, పైపులు,కప్పులు తయారుచేసే యంత్రాలు రెండు ప్రెస్సులుగల ముద్రణాలయ సామగ్రి ఆటోమేటిక్ ఫోల్డర్, ఫొటో ఎన్‌గ్రేవింగ్ కెమెరా, ఎలెక్ట్రానిక్ ప్లాస్టిక్ ప్లేట్ చేసే యంత్రం కూడా ఉన్నది.

చిన్న సైజు ట్రాక్టర్లు, ఫోర్క్‌లిఫ్టు ట్రక్కులు, శాగితంచేసే యంత్రాలూ ఉన్నవి.

అమెరికన్ అధికార్లు ఈయంత్రాల ఉపయోగాన్ని గురించి భారత ప్రభుత్వంతో సంప్రతించిన మీదట ఎన్నిక చేసి తెప్పించారు. ఇండియా పంచవర్ష ప్రణాళిక క్రింద అభివృద్ధిపరిచే పరిశ్రమలకు పనికివచ్చేవిగా తెప్పించటం జరిగింది.

ఈ అమెరికన్ శాలలోని యంత్రాలపట్ల ఇండియన్ వ్యాపారస్థులు మంచి ఆసక్తి చూపుతున్నారు. చాలామంది దిగుమతి లైసెన్సుల కోసం దరఖాస్తులు పెట్టుకొన్నారు.

ఈ యంత్రాల కంపెనీల వారిలో చాలామందికి ఇండియాలో వారి పంపిణీదార్లు ఉన్నారు. కనుక కొనగోరేవారికి స్థానికంగా ఇవి లభించగలవు.

అమెరికన్ శాలలో ఒక విక్రయ విభాగం, వ్యాపార సమాచార కేంద్రం ఏర్పాటు చేయబడినవి. ఒక వాణిజ్య గ్రంథాలయం కూడా ఏర్పాటు చేసి కాట్లాగులు, విక్రయ వివరపత్రాలు పెట్టారు. ఎగుమతి దిగుమతి నిబంధనల గ్రంథాలు కూడా ఉన్నవి.

అమెరికా వాణిజ్యశాఖ శాలూరు డేవ్స్ ఎల్. షీల్డు వీటిని చూస్తున్నారు. ఆసక్తి గలవారు అమెరికా రాయబారి కార్యాలయం చిరునామాకు శ్రీ షీల్డుకు వ్రాయవచ్చును.

గ్రామాల అభివృద్ధికి కృషి ముఖ్యం

అంతర్జాతీయ గ్రామీణ యువకుల మహాసభలో సూచన

న్యూఢిల్లీ, డిసెం 17

గ్రామీణ పట్టణ ప్రాంతాల జీవన స్థాయిలో అధిక వ్యత్యాసాలున్న దేశాలందు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిగట్టి కృషి జరుగాలని భారత ప్రధానన్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా సూచించారు. ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ గ్రామీణ యువజన మహాసభ యొక్క ఐదు రోజుల సమావేశాలకు ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ సిన్హా గ్రామాల అభివృద్ధిఅత్యంత ఆవశ్యక మన్నారు. ఈ సభలకు భారత దేశ కాక 23 దేశాల నుండి ప్రతినిధులు వచ్చారు. ఈ దేశాలలో రైతులు ఎదుర్కొనే సమస్యలు ప్రధానంగా ఈ సభలలో చర్చింప బడుతవి.

గజ్వేల్ సమితి గ్రామంలో గ్రామ సహాయకులకు శిక్షణ

హైదరాబాద్, డిసెం 17

గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం ఈనెల 6 నుంచి 8 వరకు గజ్వేలు సమితికి చెందిన వడ్డేపల్లి గ్రామములో జరిగింది. ఈ శిబిరంలో సర్కిల్‌కు చెందిన పరిసర గ్రామాలలోని 60 మంది గ్రామసేవకులు శిక్షణపొందారు మెదక్ కలెక్టర్ శ్రీ టి.ఎన్.కపూర్ శిబిరాన్ని ప్రారంభించారు గజ్వేల్ సమితిఅధ్యక్షులు శ్రీ భీరెడ్డి ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించారు జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి శ్రీ బి కిషన్‌ప్రసాద్ సభలో ప్రసంగించారు.

లిటిల్ ఫ్లవర్ హయ్యర్ సెకండరీ స్కూలు

రాష్ట్రపరిశ్రమలశాఖ కార్యదర్శి అధ్యక్షతన క్రీడోత్సవ సభ

హైదరాబాదు, డిసెంబరు 17

ఫతేమైదాన్‌లో మొన్న జరిగిన లిటిల్ ఫ్లవర్ హయ్యర్ సెకండరీ స్కూలు విద్యార్థుల వార్షిక క్రీడా పోటీ ఉత్సవ కార్యక్రమాలకు రాష్ట్ర పరిశ్రమలశాఖ కార్యదర్శి శ్రీ ఐ. వి. నాయుడు అధ్యక్షత వహిస్తూ విద్యార్థులు సత్ప్రవర్తనను క్రమశిక్షణను అలవర్చుకోవలసిందని హితవుచెప్పారు.

దేశంలోని బాలబాలికలకు విద్యా సౌకర్యాలు కల్పించుటకై క్రైస్తవ మిషనరీలు చూపుతున్న శ్రద్ధాసక్తులను పేర్కొని వారిని అభినందించారాయన. ఈహైస్కూలులో ఉన్నత విద్యార్థిని పరిశీలించుచున్నందుకు సంస్థ అధికారులను శ్రీనాయుడు ప్రస్తుతించారు. వివిధ పోటీలలో పాల్గొని గెలుపొందినవారికి శ్రీమతి నాయుడు బహుమతి ప్రదానంచేశారు.

ఈకార్యక్రమ ప్రారంభం కావడానికి ముందు సంస్థ ప్రిన్సిపాల్ అతిథులకు అహుతులకు స్వాగతం చెబుతూ సంస్థలో ప్రస్తుతమున్న విద్యార్థులసంఖ్య 1168 అని యీసంవత్సరంలో జరిగిన హెచ్.ఎస్.సి. పరీక్షలకు 49 మంది విద్యార్థులను పంపటము జరిగిందని వారిలో 42 మంది ఉత్తీర్ణులైనారని అన్నారు. 12 మంది ప్రథమ శ్రేణిలోను, 24 మంది ద్వితీయశ్రేణిలోను 6 గురు తృతీయశ్రేణిలోను పరీక్షలందు కృతార్థులైనారని ఆయన వివరించారు.

1960జూన్‌లో పాఠశాలహయ్యర్ సెకండరీ స్థాయికి పెంపుచేయబడిందని దీనిలో యిప్పుడు చదువుకొంటున్న మొదటి జట్టుకు చెందిన విద్యార్థులు 1964 లో జరిగే హయ్యర్ సెకండరీ పరీక్షకుహాజరవుతారని సంస్థలోవిద్యార్థులు వివిధ పోటీలలో పాల్గొని ప్రతిభ చూపించుటకవకాశాలు కల్పించబడ్డాయని ప్రిన్సిపాల్ చెప్పారు.

శాసన మండలి ఓటర్ల జాబితాలు

క్లెయిములు, అభ్యంతరాల విషయంలో అప్పీళ్లు

హైదరాబాద్, డిసెంబర్ 17

దిగువ తెల్పిన నియోజకవర్గాలలో వాటికి ఎదురుగా పేర్కొన్న అధికారులను ఆయా నియోజకవర్గాలకు అప్పీళ్ళ పరిశీలనాధికారులుగా ఎన్నికల కమీషనర్ నియమించిందనిప్రజల సమాచారార్థం వెల్లడించడమైనది.

క్లెయిములు,అభ్యంతరాల విషయంలో ఓటర్ల నమోదు అధికారులు యిచ్చిన తీర్పులపై అప్పీలు చేసుకోదలచినవారు వారి నియోజకవర్గానికి సంబంధించిన అప్పీళ్ళపరిశీలనాధికారికి తీర్పు ఇచ్చిన తేదీనుండి 15 రోజులలో అప్పీలు చేసుకోవచ్చు

పట్టభద్రుల నియోజకవర్గాలు:

ఉత్తర సర్కార్ల పట్టభద్రులు కలెక్టరు విశాఖపట్నం, మధ్యసర్కార్ల పట్టభద్రులు కలెక్టరు తూర్పు గోదావరి, దక్షిణ సర్కార్ల పట్టభద్రులు కలెక్టరు గుంటూరు, తూర్పు రాయలసీమ పట్టభద్రులు కలెక్టరు నెల్లూరు, పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు కలెక్టరు కర్నూలు, హైదరాబాదు పట్టభద్రులు కలెక్టరు హైదరాబాద్, తెలంగాణా పట్టభద్రులు కలెక్టరువరంగల్లు.

ఉపాధ్యాయులనియోజకవర్గాలు:

ఉత్తర సర్కార్ల ఉపాధ్యాయులు కలెక్టరు విశాఖపట్నం, మధ్యసర్కార్ల ఉపాధ్యాయులు కలెక్టరు తూర్పు గోదావరి, కృష్ణా ఉపాధ్యాయులు కలెక్టరు కృష్ణా, గుంటూరు ఉపాధ్యాయులు కలెక్టరు గుంటూరు. తూర్పు రాయలసీమ ఉపాధ్యాయులు కలెక్టరు నెల్లూరు, పశ్చిమ ఉపాధ్యాయులు కలెక్టరు కర్నూలు పశ్చిమతెలంగాణా ఉపాధ్యాయులు కలెక్టరు హైదరాబాదు, తూర్పు తెలంగాణాఉపాధ్యాయులు కలెక్టరు వరంగల్లు.

అహ్మదాబాదు మున్సిపల్ బడ్జెట్

అహ్మదాబాద్, డిసెం 17

అహ్మదాబాదు మున్సిపల్ కమిషనర్ ఎమ్.డి. రహపాల్ 1962-63 సంవత్సరానికి మున్సిపల్ స్టాండింగ్ కమిటీకి రు 10లక్షల మిగులుబడ్జెట్‌ను ప్రకటించారు. ఈ బడ్జెట్‌లో రు. 687.34 లక్షలు ఆదాయం రు 677.35 లక్షలు ఖర్చుచూపబడింది.

వైర్‌లెస్ డిటెక్షన్ సెట్

బాంబర్గు, డిసెంబర్ 17

పశ్చిమ జర్మనీలో ప్రసిద్ధిపొందిన టెలిఫంకన్ కంపెనీ వారు కంపెనీల మేనేజర్ల కార్యదర్శుల కోసం ఒక వైర్‌లెస్ డిటెక్షన్ సెట్ తయారు చేశారు దీనిలోగల రిసీవరు ట్రేన్సిస్టర్ వాల్వులతో తయారు చేశారు. కార్యదర్శులు తమ ఇయర్ ఫోను ద్వారా రిసీవరులో తగిలించుకుని వినవచ్చు. ఇది బేటరీల సహాయంతో 50 గంటలసేపు పనిచేస్తుంది. డిటెక్టింగు యంత్రాన్ని టైపురైటరు దగ్గరున్న ఒక ఎయిరలో తగిలిస్తారు.

మద్రాసులో సర్కారామ ప్రదర్శనం

మార్చి 20 నుంచి ప్రారంభం

మద్రాసు, డిసెం 17

ఇటీవల కలకత్తాలో ప్రదర్శింపబడిన విచిత్ర సినీమా అమెరికన్ "సర్కారామ" మార్చి 20 నుంచి మద్రాసులో చూపబడుతుందని దాని మేనేజర్ రిచర్డు ఎల్. సిమ్సన్ ప్రకటించారు.

ఈ ప్రదర్శనానికి ప్రాథమిక ఏర్పాట్లు చూడటానికి బుధవారము నాడు మద్రాసువచ్చిన శ్రీ సిమ్సన్ కలకత్తాలో'సర్కారామ'నూ8,80,000 మందిదాకా తిలకించారని చెప్పారు దీని ప్రదర్శనం బొంబాయిలో డిసెంబరు 16న ప్రారంభమయింది.

"సర్కారామ"ను ఏర్పాటు చేయాలనుకొంటున్న తేనాంపేటలోని కాంగ్రెసు గ్రౌండ్సును శ్రీ సిమ్సన్ పరిశీలించి, అధికారులతోనూ, వ్యాపార సంస్థల ప్రముఖులతో రెండు రోజుల పాటు చర్చలు జరిపారు.

మొన్న ఆయన బెంగుళూరు వెళ్ళారు. అక్కడ కూడా "సర్కారామ" ప్రదర్శనం జూన్ 1 నుంచి జరుగుతుంది.

వాల్టడిస్నీ ప్రతిభకు నిదర్శనమైన సర్కారామ వలయాకారపు సినీమా థియేటరు. ఈ థియేటరులో ప్రేక్షకులు మధ్య కూర్చుంటారు. చుట్టూ 360 డిగ్రీల తెరపై నాలుగు అమెరికన్ రంగులచిత్రాలు ప్రదర్శింపబడుతవి. ఈ సినిమా చూస్తుంటే ప్రేక్షకుడు ఆ దృశ్యాల మధ్య ఉన్నట్టు విచిత్రానుభూతి పొందుతాడు. బ్రహ్మాండమయిన వంతెన మీదుగా బస్సు న్యూయార్కులోకి వెళ్ళుతున్నప్పుడు, గ్రాండ్ కాన్యన్ (లోయ) మీద తక్కువఎత్తున విమానంద్వారా పోతున్నప్పుడు ప్రేక్షకులవళ్లు జలదరిస్తుంది.

సర్కారామ ప్రదర్శించబడే పెద్ద జయోడిసిక్ డేరా నిర్మాణం, దాని ఇంజనీరింగ్ ప్రత్యేకతలే ప్రేక్షకులకు ఆశ్చర్యం కలిగిస్తవి. ఈ డేరా మధ్యన ఒకేసారి 6 వందలమంది కూర్చుని చుట్టూఅమర్చబడిఉన్న 11 తెరలపై ప్రదర్శించే అరగంట సినీమాలనుచూడవచ్చును.

అమెరికాసమాచారశాఖ ఏర్పాటు చేసిన ఈ సర్కారామ సినీమాను ఇంతవరకు మాస్కో సహా ఆరు దేశాల రాజధాని నగరాలలో 40 లక్షలమంది ప్రేక్షకులు తిలకించారు. దీన్ని తొలిసారిగా 1958లో బ్రసెల్స్‌లో జరిగిన వసుదసంతలో ప్రదర్శించారు.

డాక్టరు ఎ.పి.రంగా యోగవ్యాయామ ప్రదర్శనలు

ప్రభుత్వవ్యాయామకళాశాలలో

హైదరాబాదు, డిసెంబరు 17

ఇటీవల హైదరాబాదు ప్రభుత్వ వ్యాయామ కళాశాల ఆటస్థలమునందు ప్రిన్సిపాల్ మీర్ అశద్ అలీ అధ్యక్షతన 'యోగవ్యాయామ సింహ' 'ఆంధ్రశ్రీ' డా. ఎ. పి రంగా (పటమటలంక, ప్రకృతి ఆశ్రమం) యోగ వ్యాయామబల ప్రదర్శనము గావించినారు. ప్రథమమున ఐ. పుల్లయ్య శ్రీ రంగాను సభికులకు పరిచయముచేసినారు, అనంతరము రంగాఅద్భుతమైన చైనా కప్పు బ్యాలెన్సులు, సైకిల్ ఫీట్సు, యోగాసనములు, సూర్యనమస్కారములు, షట్‌క్రియలు, కాండో ఫీట్సు, కండర సౌష్టవము, కండర చలనము మొదలైనవి ప్రదర్శించి ప్రేక్షకులమన్నలన నందుకొన్నారు. ప్రదర్శన కాలమునఆయన అయా పరిశ్రమలను గురించి విపులముగా వాటిప్రయోజనాలను వివరించారు.

ఎవరైనాగృహస్థులతోనూ యోగవ్యాయామాలు చేయవచ్చునని, స్త్రీలకు ఇది ఎంతో అవసరమని, ఆరోగ్యాలు స్వస్థత చేకూరుటేగాక, ఆత్మశాంతికి, స్థిర సంకల్పానికి అందరికీ యిది ఎంతో ముఖ్యమని డాక్టరు రంగా తెలిపారు ఐ. పుల్లయ్య వందన సమర్పణతో సభ ముగిసినది.

అనంతరం డాక్టరు రంగా గౌరవార్థం ప్రభుత్వ వ్యాయామ కళాశాల విద్యార్థులు అల్పాహారవిందు చేశారు.

కాంగ్రెసు అసమర్థంగా తయారైంది

అశోక్ మెహతా ఎన్నికల ప్రచారం

గౌహతి, డిసెం 17

జీర్ణవస్త్రాల పారవేసిన విధంగానే వచ్చేఎన్నికలలో కాంగ్రెసును అధికారంనుండి దింపివేయాలని ప్రజా సోషలిస్టుపార్టీ నాయకుడు అశోక్ మెహతా ఎం. పి. ఇక్కడ తెలిపారు.

అస్సాం రాష్ట్రంలో తమ పార్టీ ఎన్నికలప్రచారాన్ని ఇక్కడ ప్రారంభిస్తూ కాంగ్రెసు ఇప్పుడు బలహీనముగా అసమర్థంగా తయారైందన్నారు. కాంగ్రెసును మళ్ళీఅధికారంలోకి తస్తే మనపరిహద్దుల రక్షణగాని, జాతీయ సమైక్యతగాని సమర్థంగా జరుగదని అన్నారువీరు.

అల్పసంఖ్యాక వర్గాలకై ఉపమంత్రి

కేంద్రంలో నియమించబడాలని రాజ్యసభలో డిమాండు

న్యూఢిల్లీ, డిసెం 17

కేంద్ర హోం మంత్రిత్వ శాఖలో మైనారిటీ వ్యవహారాల చూచేందుకు ఒకఉపమంత్రినియమించాలని మొన్న రాజ్యసభలో ఒక ప్రయివేటుసభ్యుని తీర్మానంపై జరిగిన చర్చ సందర్భంగా కోరబడినది. ఈతీర్మానంలో దేశంలోని అల్పసంఖ్యాకుల హక్కుల రక్షణకై ఒక కమిషన్‌ను నియమించాలని సూచింపబడినది ఈతీర్మానాన్ని శ్రీ భూపేశ్‌గుప్త డిసెంబర్ 8 వ తేదీన ప్రతిపాదించారు.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసుసభ్యురాలు శ్రీమతి అనీస్ కిద్వాయ్ అల్పసంఖ్యాక వర్గాల వ్యవహారాల చూడటానికి ఉపమంత్రిని నియమించాలనికోరింది.

గోవా పోలీసులలో పెరుగుతున్న అధైర్యం

బెల్‌గాం, డిసెం 17

గోవాలో పోర్చుగీసు సైనికులలో నైతికబలం తగ్గిపోతున్నదని మొన్న మరికొందరు పై అధికారులఉత్తర్వులు పాటింప నిరాకరించినందుకు అరెస్టు చేయబడినారని తెలుస్తున్నది. మొన్న పోర్చుగీసుఅధికారులచే ఒకసివిలియన్ అరెస్టు చేయబడినాడని గోవాజాతీయవాదులదాడిని తొమ్మిదిమంది గోవన్ పోలీసులు ఎదుర్కొని నిరాకరించారని తెలుస్తున్నది.

ఉత్తర బొంబాయి నియోజకవర్గం

హిందూ మహాసభ వేరేఅభ్యర్థిని నిలబెడ్తుందట

బొంబాయి, డిసెంబర్ 17

ఉత్తర బొంబాయి పార్లమెంటరీ నియోజక వర్గంలో హిందూమహాసభ ఆచార్య కృపలానీ కృష్ణమీనన్‌ల అభ్యర్థిత్వాల వ్యతిరేకించగలదని తాము వేరే అభ్యర్థిని నిలబెట్టనున్నటుల మహాసభ అధ్యక్షులు మహంత్ దిగ్విజయనాథ్ తెలిపారు.

కృపలానీ ఇండియా పాకిస్థాన్‌ల మధ్య సమస్యిరక్షణ ఒప్పందాన్నిశోరే వ్యక్తి అని కృపలానీ ఒకనాడు కాకున్నా మరోరోజయినా కాంగ్రెసులో చేరే ప్రమాదం ఉన్నదని ఇకమీనన్ చైనా పక్షపాతిఅని రక్షణ మంత్రిగా తన విధుల సరిగా నిర్వర్తించగలుగలేదని దిగ్విజయనాథ్ సూచించారు.మహాసభబొంబాయి యూనిట్ ఈనియోజక వర్గంనుండి అభ్యర్థిని త్వరలో నిర్ణయించగలదన్నారు.

మోమిన్ పేటలో హరిజన దినోత్సవం

హైదరాబాద్, డిసెం 17

మోమిన్ పేట పంచాయతీ సమితి బ్లాకులోని మాధారం గ్రామంలో ఇటీవల హరిజన దినోత్సవం జరిపారు. ఈ సందర్భంలో జరిగిన ఊరేగింపులో బ్లాకు అధికారులు, హరిజనులు తదితరులు పాల్గొన్నారు. హరిజన గృహాలకువెళ్ళి పారిశుద్ధ్యాన్నిగురించివారికి బోధించారు. హరిజన బాలురకు స్నానాలు చేయించి పర్వదినంనాడులాగా శుభ్రమైన దుస్తులను ధరింపజేశారు. హరిజనవాడలోనూ ఆపరిసర పాఠశాలల్లోను ఉన్న మంచినీటిబావులను శుభ్రపరచారు. హాజరైన వారందరికీ మిఠాయి, పాలు పంచారు, ఆరోజు సాయంత్రం పిల్లల ఆటలపోటీలు కూడా జరిపి బహుమతులు పంచారు.

సాయంత్రం జరిగిన బహిరంగసభలో అస్పృశ్యతా నివారణనుగూర్చి పలువురు ప్రసంగించారు.

హరిజన బాలురకు కనీసం వారానికి రెండుసార్లు అయినా స్నానానికి ఏర్పాట్లు చేస్తానని, హరిజన బాలురు పాఠశాలకు వెళ్ళేట్లుగా శ్రద్ధతీసుకుంటానని గ్రామ పంచాయతీ హరిజన సభ్యుడు వాగ్దానం చేశారు.

కాంగోలో సమితివ్యయం

వచ్చే జూన్ వరకు మంజూరి

న్యూయార్క్, డిసెంబర్ 17

కాంగోలో 1962 జూన్ నెలఆఖరు వరకు సమితి తన కార్యకలాపాలకొనసాగించడానికై ఐక్యరాజ్య సమితి బడ్జెట్ కమిటీ 80 మిలియన్ డాలర్ల మంజూరుచేసింది

వైద్యవిద్వాన్ పరీక్షా ఫలితములు

విజయవాడ, డిసెం 17

గత అక్టోబరునెలలో జరిగిన వైద్య విద్వాన్ పరీక్షయందు యీ దిగువ నెంబర్లు కలవారు ఉత్తీర్ణులయినారని ఆంధ్ర ఆయుర్వేద పరిషత్తు పరీక్షా కార్యదర్శి శ్రీ రంభంమెట్టు విష్ణువర్ధనరావు ప్రకటించారు.

8, 4, 6, 7, 8, 9, 10, 13, 14, 15, 22, 23, 25.

రాష్ట్ర లేబర్ పార్టీ సమావేశం

అడ్‌హాక్ కమిటీ యేర్పాటు

విజయవాడ, డిసెం 17

ఆంధ్రప్రదేశ్ లేబర్ పార్టీ జనరల్ బాడీ సమావేశం విజయవాడ కాడవపేటలో శ్రీ పి. యస్. చంద్రరావు అధ్యక్షతన యీనెల 10 న జరిగినది.

సభకు ఆయా ప్రాంతములనుండి పార్టీప్రముఖులు కార్యకర్తలు హాజరైరి

రామదండుపత్రిక ఎడిటర్ శ్రీ వెలమర్తి శిఖామణి దేశంలో శ్రామిక ప్రజలకు జరుగుచున్న అన్యాయాలను వివరించి శ్రామికుల పురోభివృద్ధి కార్యక్రమమును దానిని సాగించుకొనుటకు లేబరుపార్టీ నిర్మాణము యొక్క అవశ్యకతను స్పష్టీకరించిరి. ఈ దిగువవారుకూడా సభలో లేబరు పార్టీ యొక్క అవశ్యకతను గూర్చి తమ అభిప్రాయములను వెల్లడించిరి. శ్రీ వై. డి. అండ్రూస్ శ్రీ బి. పి. రత్నం శ్రీ కె. వెంకటరత్నం యింకా అనేకమంది ఉపన్యసించిరి.

సభలోయీదిగువ తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదించబడినవి:

శ్రీ వెలమర్తి శిఖామణిగారిఆధ్వర్యమున సుమారు పది సంవత్సరములనుండి నడుపబడుచున్న ఆంధ్ర ప్రదేశ్ జాతీయ లేబరు సంఘమునూ 1954 వ సంవత్సరములో స్థాపించబడిన ఆంధ్ర ప్రదేశ్ లేబర్ పార్టీలయొక్క విలీనీకరణకు యీసభవారు ఏకగ్రీవముగా తీర్మానించడమైనది.

ఈ దిగువవారిని అడ్‌హాక్ కమిటీగా ఎన్నుకోవడమైనది

శ్రీ వెలమర్తి శిఖామణి (చైర్మన్) శ్రీ పి. యస్. చంద్రరావు (వైస్ చైర్మన్) శ్రీ బి. పి రత్నం (వైస్‌చైర్మన్) శ్రీ కలేకూరి వెంకటరత్నం (ప్రధాన కార్యదర్శి) శ్రీ కటికల గాబ్రియేల్ (సహాయకార్యదర్శి) శ్రీ బాడి శ్రీనివాసరావు శ్రీ టి. అమృతరావు (సభ్యులు)

ప్రతి జిల్లానుండి ఒక్కొక్కర్ని కోఆప్టు చేసుకొనుటకు కమిటీకి అధికారమివ్వడమైనది

1962 జనవరి మొదట వారంలోపున ప్రతిజిల్లాలోను పార్టీకమిటీలను ఏర్పాటుచేసి మొదటివారం జనవరిలోనే విజయవాడలో పెద్ద ఎత్తున ప్రథమ ఆంధ్రప్రదేశ్ లేబర్ పార్టీ మహాసభజరుపుటకు ఏకగ్రీవముగా తీర్మానించడమైనది.

1962 జనరల్ ఎన్నికలలో అభ్యర్థులను నిలబెట్టుటకు ఏకగ్రీవముగ

అమెరికన్ పరిశ్రమలు సృష్టించినకొత్తవస్తువులు

వాషింగ్టన్, డిసెంబర్ 17

అమెరికన్ పారిశ్రామిక రంగంలో 1961 లో అనేక కొత్త వస్తువులు కొత్తఉత్పత్తి పద్ధతులకు గానుగా60,100 పేటెంట్లు జారీచేయటం జరిగింది.

జీవితంలో ఏ ఒక్క అంశంగాని విడోవిధంగా వీటిలో దేని ప్రభావానికో ఒకదానికి గాని, లేదా ఎక్కువ వాటికి గాని లోనుగాకుండా పోలేదనిపిస్తున్నది. పరిశోధన సౌకర్యాల అభివృద్ధికి అమెరికన్ పరిశ్రమలవారు పెట్టిన పెద్ద పెట్టుబడులు ఈపరిశోధకులను ఎంతగానో ప్రోత్సహించినవి. 1961 లో పరిశ్రమలవారే 8,500 కోట్ల డాలర్ల ధనాన్ని వ్యాపారపద్ధతుల, కొత్తవస్తు రూపాల పరిశోధన, అభివృద్ధి కృషికి వెచ్చించారు.

ఈ సంవత్సరంలో కొత్తగా సృష్టి జరిగిన కొత్తవస్తు రూపాలు, ఉత్పత్తి పద్ధతులలో కొన్ని ఇవి:

కొత్త కంప్యూటర్

అద్భుతంగా కనుపించే మోలిక్యులర్ ఎలెక్ట్రానిక్సు రంగంలో ఎంతో ఉపయోగపడే కొత్తరకం కంప్యూటర్ ఒకదానిని రూపొందించారు. ఇది సిగరెట్టు ప్యాకెట్ సైజులోఉంటుంది. దీని బరువు 10 ఔన్సులు మాత్రమే. లోపాలను కరిగించి ఆవిరిచేసే వేపర్స్ మీద పూత వేస్తారు. దీనివల్ల ట్రాన్సిస్టర్ రేడియో సర్క్యూట్‌ని చిన్న పెన్సిల్ రబ్బరు సైజులో కుదించి చేయ వచ్చునంటున్నారు.

కార్లు

అమెరికాలో తయారయ్యే 1962 మోడల్ కార్లలో ఎక్కువ భాగాన్ని ఈ అక్టోబరులో ప్రజలు చూపారు. వీటిలో చాలకొత్త మార్పులు చేయబడినవి. ఇంజన్‌లో అయిలుమార్పుటం ఏడాదికి రెండు సార్లు మాత్రం స్వల్పలూబ్రికేషన్ చేయించటం, 30,000-33,000 మైళ్ళు తిరిగిన తరువాత మాత్రమే పెద్ద లూబ్రికేషన్ చేయించటం వంటి వాటికి అనుగుణంగా ఈ మార్పులు చేశారు. కొన్ని కార్లలో బ్రేకులు వాటంతటఅవే నర్దుకొనే ఏర్పాట్లు ఉన్నవి. చిన్న కారులకు త్రి-స్పీడ్ ఆటోమాటిక్ ట్రాన్స్మిషన్ క్లచ్‌ని కాలితో తొక్కకుండా చేతితోనే మార్చి తోసుకొనే సౌకర్యం ప్రవేశ పెట్టారు.

ఆటోమిట్రాలజీ

దానంతట అదే కొలిచే కొత్త పరికరం ఒకటి వెలసింది. ఒకఫ్యాక్టరీలో తయారయ్యే వస్తువులన్నీ నూలు వాసి తేడా లేకుండా ఖచ్చితంగా సమరూపంలో ఉండేట్లు చేయడానికిఇది తోడ్పడుతుంది. 1961 లో ఈకొలత పరికరాల కొనుగోలుకే 450 కోట్ల డాలర్లు వెచ్చించబడింది. మరమనిషిపోలిన కొలత పరికరాలు తనికీ సాధనాలు పరిశ్రమలలో మరింత నాణ్యమైన సరుకు తయారికి బాగాతోడ్పడుతున్నవి. ఒక వస్తువులోని వివిధ భాగాలను మరింత ఖచ్చితంగా తనిఖీ చేసి దోషాలను పట్టి చూపే ఈ పరికరాలు ఎంతో ఉపయోగం. మేషన్ వల్ల పరికరాలకు గిరాకి హెచ్చుతున్నది.

మాట్లాడుకునే యంత్రాలు

అమెరికాలో వ్యాపార పారిశ్రామిక, విజ్ఞానశాస్త్ర, ప్రభుత్వ సంస్థలలో- అన్నీకలిసి 5,000 కంప్యూటర్లు వాడుకలో ఉన్నవి. వీటిలో 45 శాతం దాకా అమెరికన్ కంపెనీలే వాడుతున్నవి. ఇట్లా వాడేకంపెనీల సంఖ్య 500 ఉన్నది. వ్యాపార కార్యాలయాలలోఉపయోగించబడే కంప్యూటర్లు చాలాభాగం చేసే పనికి అవి ఇతర కంప్యూటర్లతో మాట్లాడవలసి ఉంటుంది.

కాంచి ఆఫీసు నుంచో, గిడ్డంగి నుంచో, ఫ్యాక్టరీ నుంచో ఈ కంప్యూటర్ తనకు కావలసిన ఈ సంఖ్యా వివరాలను అదే అడిగి తెలుసుకొంటుంది. ఈ యంత్రాలు మామూలు టెలిఫోను ద్వారా ఒకదాని నొకటి అడిగి తెలుసుకొంటవి. అడిగే మాటలు టెలిటైప్ చేసి, వినేమాటలు టేలాఫోన్ సర్వీస్ అనే ఒక కొత్త పద్ధతి ద్వారా స్వీకరిస్తుంటవి. ఒక టైపు భాషను ఇతర టైపులలోని అనువదించే ఎలక్ట్రానిక్సు ట్రాన్సలేషన్ మిషన్‌కూడా ఉంటుంది. అంటే ఈ కంప్యూటర్లు ఒకదానితో ఒకటి మాట్లాడుకునే మరమనుషులు అన్నమాట.

ఆటోమేటిక్ ఇస్త్రీ హాపులు

అమెరికా ఇస్త్రీ హాపులలోనూ, పెట్రోలు బంకులవద్దనూ తదితర కూడలి ప్రదేశాలలో ఈనాడు15,000 కు పైగా ఆటోమేటిక్ ఇస్త్రీ యంత్రాలు వెలిసినవి. మరేమీ అక్కర్లేదు. యంత్రంలో దానికి కావలసిన నాణెం వేసి బట్టలు అందిస్తే అది ఉతికి, ఇస్త్రీ చేసి చిటికెలో ఇచ్చేస్తుంది. ఇవి డ్రయ్ క్లీనింగు యంత్రాలు.

రంగుల టెలివిజన్

రంగుల టెలివిజన్ ప్రసారాలు చూడటానికి వీలయ్యే కొత్త టెలివిజన్ సెట్ల అమ్మకం బాగా పెరిగింది. పూర్వపువాటికంటే వీటి నాణ్యత బాగా వెచ్చించారు. మరమ్మతులకు వెళ్ళవలసిన అవసరం తగ్గింది. కనుక వీటి అమ్మకాలు పెరిగినవి, 1961 లో వీటి అమ్మకం రెట్టింపు అయింది.

గృహ నిర్మాణ విప్లవం

గృహ నిర్మాణంలో ఈనాడు అమెరికా విప్లవాత్మక పద్ధతులను సరికొత్త వస్తువులను ఉపయోగిస్తున్నది. కాంక్రీటు పలకల ఖరీదుకే గట్టి కొయ్య ప్లోరింగ్ ఇప్పుడు సాధ్యమవుతున్నది. ఇంటిలోపల గదుల విభాగానికి ముందుగా ఫ్యాక్టరీలో తయారయ్యే గోడలను ఉపయోగిస్తున్నారు. ఇదివరకు ఒక స్నానాల గది నిర్మాణానికి అయే ఖర్చుతో ఇప్పుడు రెండింటిని నిర్మించే సులుసూత్ర చవక పద్ధతి వచ్చింది. ప్రతి ఇంటికి ఏర్ కండిషనింగు, వెంటనే తడిఆరిపోయే గచ్చు వెల్ల వంటివి కవిపెట్టారు. కొత్తరకం తలుపులు, ద్వారబంధాలు తక్కువ ఖరీదులో వస్తున్నవి.

కొత్తరకం టైపురైటరు

అమెరికాలో ఇప్పుడొక కొత్తరకం టైపురైటర్ యంత్రం వాడుకలోకి వచ్చింది. మామూలు దానికిలాగా దీనికి వెనక్కూ ముందుకూ జరిగే పేపర్ క్యారేజీ ఉండదు. టైప్ బార్ కూడా లేదు. అక్షరాలు, అంకెలు, రామాలు, ఫుల్ స్టాపులువగైరా అన్నీ ఆక్రూట్ పండు సైజు, నికెల్ పూతగల గోళం మీద [స్ఫియర్] అమర్చి ఉంటవి. దీనిని టైపురైటర్ లోపల భాగంలో ఒక క్యాయర్ మీద బిగిస్తారు. ఇది ఎడమ నుంచి కుడికి కదులుతుంటుంది. ఏ అక్షరం నొక్కినప్పుడు అది పడేట్లుగా గోళం [బంతి] కావలసిన పొజిషన్‌కి మారుతుంటుంది అందుకు దీనికి రెండు ఇరుసులు పెట్టారు. ఈ కొత్త మిషన్‌వల్ల ఇదివరకటి కంటే బాగా ఎక్కువ స్పీడ్ వస్తుందంటున్నారు. దీనిలో కొన్ని రకాల అక్షరాలు పడేట్లు టైప్ చేయవచ్చును.

.....

చేనేత వస్త్రాలపై ప్రత్యేక రిబేటు

హైద్రాబాద్, డిసెం 16

"అఖిలభారత చేనేత వారం" జరిగే రోజుల్లో చేనేత వస్త్రాల చిల్లర అమ్మకంపై యిప్పుడు యిస్తున్న [రూపాయికి 5 నయా పైసలు] రిబేటు కాక రూపాయికి 5 నయా పైసల ప్రత్యేక రిబేటు యివ్వాలని నిశ్చయించారు. రాష్ట్రంలో విజయవాడలోని ఆంధ్ర చేనేత సహకార సంఘం, హైద్రాబాదులోని హైద్రాబాదు చేనేతసహకార సంఘం, ప్రాథమిక చేనేత సహకార సంఘాలు, ప్రభుత్వ కుటీర పరిశ్రమలు, చేతి పనుల అమ్మకం కేంద్రాలలో అమ్మే వస్త్రాలపై యీ రిబేటు యిస్తారు. ఈ తగ్గింపు 8 రోజులు మాత్రమే, అంటే 1962 జనవరి 7 వ తేదీ నుండి 1962 జనవరి 14వ తేదీ వరకు [రెండు రోజులు కలుపుకొని] అమలులో ఉంటుంది.

మరాటీ గ్రంథాలయ సభలు

హైద్రాబాదు, డిసెం 17

మరాటీ సాహిత్య పరిషత్తు ఆధ్వర్యాన వచ్చేనెల 14,15లలో మరాటీ గ్రంథాలయ మహాసభలు యిక్కడ జరుగుతాయి.



హైద్రాబాదు ఎ

మంగళవారం డిసెంబర్ 19

406.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని (విజయవాడ నుండి 8లే), 6-55 కార్యక్రమవివరణ 7-00 తె-వా 7-15 సంగీత శిక్షణ, 7-30 విజయవాడ వలె, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ఆంధ్రానీ మాటూస్: వయొలిన్, 8-45 ప్రసార సమాప్తి.

మ: 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-30 శాస్త్రీయ సంగీతం, 1-30 వాద్య గోష్ఠి, 1-50 తె-వా, 2-00 హైద్రాబాదు వి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు వి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్యనందిని, (విజయవాడ నుండి 8లే), 6-30 నగరవాణి మాట ఒకే నాటికరచన: ఎస్. సుబ్బారావు, లలితసంగీతం, 7-00 తె-వా, 7-15 మరాటీ శ్రోతలకు, 7-30 సుగమ్ సంగీత్, 7-45 రేడియో వార్తా వాహిని, 7-55 విరామ సంగీతం, 8-00 బ్రజ్‌సంగము (ఉర్దూ), 8-10 విరామ సంగీతం, 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-25 విరామ సంగీతం, 8-30 నృత్య సంగీతం సమర్పణ: ఎస్.వి. రమణరావు, 9-00 అం-వా, 9-15ఉ-వా, 9-30 హిందూస్థానీ సంగీత కచేరీ- నిస్సార్ హుస్సేన్ ఖాన్ (ఆహూతుల సమక్షంలో) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 10-40 హైద్రాబాద్ ఎ వలె, 12-10 గాత్రకదంబం, 12-30 హైదరాబాదు ఎ వలె, 2-00 వి. లక్ష్మి, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-30 గ్రామస్థులకార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-45 హైదరాబాదు ఎ వలె, 8-00 నాదస్వరం, 8-15 హైద్రాబాద్ ఎ వలె, 9-15 వి. లక్ష్మి, 9-30 శ్రీనివాస విలాసము సంగీత రూపకం నిర్వహణ: ఎమ్. కె. రావు, 10-30 హైదరాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 శుభోదయం, 6-35 భక్తి రంజని, 6-55 ప్రసార తరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 పురుహూతపై ఆర్. కృష్ణమూర్తి:వీణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 11-30 రాష్ట్రగానము. 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి 8లే), 12-10 లలిత సంగీతం, 12-30 కార్మికుల కార్యక్రమము (హైద్రాబాద్ నుండి 8లే), 1-00 పేరంటం, 1-30 లలితసంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా: 4-00స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్యనందిని, 6-30 గ్రామస్థులకార్యక్రమం 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాదు నుండి 8లే), 8-00 పురుహూతపై ఆర్.కృష్ణమూర్తి: వీణ, 8-30 ఉభయ భుకతలో పరి, 8-45 ఫిల్మ్ సంగీతం, 9-00 అం-వా, 9-15 శాస్త్రీయ సంగీతం, 9-30 హైదరాబాదు వలె, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

కటాంగా యుద్ధ విరమణప్రతిపాదనలు

సమితి ఉద్దేశాలకు భంగం కలిగించనట్టివైతే ఆమోదయోగ్యమేనని యుథాంట్ ప్రకటన

న్యూయార్కు, డిసెం 17

సమితిఉద్దేశాలకు భంగం వాటిల్లకుండా కటాంగా యుద్ధ విరమణకు సహేతుక ప్రతిపాదనలువచ్చిన పరిశీలించుటకు తాను సిద్ధమేనని సమితి ప్రధానకార్యదర్శి యుథాంట్ నిన్న కాంగో సలహా సంఘమునకు చెప్పారు.

కటాంగాపరిస్థితులను, యుద్ధవిరమణకై బ్రిటన్ చేసిన విజ్ఞప్తిని పరిశీలించుటకు 8 గురు సభ్యులతోగూడిన కాంగోసలహాసంఘంతనకోరికపై సమావేశంకాగా యు. థాంట్ ఒక ప్రకటన చేస్తూప్రస్తుతపరిస్థితుల్లో సమితిఉద్దేశాలను విరమించుకొనుట సమితిప్రతిష్ఠకే భంగకరమనిఅన్నారు. సంఘ సభ్యులు యుద్ధవిరమణపట్ల అంతఆసక్తిని ప్రకటించలేదని సమావేశానంతరం ఒక సమితి ప్రతినిధి తెలిపారు. వారంతా యుథాంట్ విధానాలకు ఆమోదం తెలిపారట.

ప్రజలస్వేచ్ఛావిహారం, రవాణా యథాస్థితికి రానంతవరకు సమితి చర్యలు కొనసాగుతూనే వుంటాయని యుథాంట్ సీనియర్ సైనిక సలహాదారు బ్రిగేడియర్ జ. జె. రిఖే తెలిపారు. కటాంగా రేడియో కేంద్రాన్ని పెసిడెంట్ భవనాన్ని ఎలిజబెత్‌విల్‌లో సమితి స్వాధీనపరచుకోవాల్సివుందని. షోంబేవలాయనం చిత్రగించాడని రేడియో కేంద్రం, భవనం సమితివశమైతే ఎలిజబెత్‌విల్ పూర్తిగా సమితి స్వాధీనంలోకి వచ్చినట్లేనని రిఖేఅన్నారు.

బెల్జియం, గ్రీకు,బ్రిటన్ యుద్ధవిరమణఅభ్యర్థననుబలపరచాయని, ప్రెసిడెంట్ పుల్ బర్టు ((బాజ్‌విల్) యుద్ధ విరమణ ప్రకటనార్థం భద్రతా మండలి సమావేశాన్నేర్పాటు చేయాలని కోరాడని. మడగాస్కర్ కూడ యీ విషయాన్నే అభ్యర్థించిందని, అగ్రరాజ్యాలేవీ మండలి సమావేశాన్ని కోరలేదని యుథాంట్ తనప్రకటనలో వెల్లడించారు.

కాంగో కేంద్రప్రభుత్వమునుదృష్టి నుంచుక అభ్యర్థనలు రాకున్న తాను పరిశీలించేదిలేదని, ఫ్రాన్సు. బ్రాజ్‌విల్లి సమితివిమానాల విహారానికి అభ్యంతరాలు చెప్పినందున తక్షణ చర్య తీసుకోబడుచున్నదని, కటాంగాలో సమితిచర్యలు త్వరగాపూర్తి చేయుటకు ఆఫ్రికా దేశాలనుండి అధికంగా సైన్యమవసరమని యుథాంట్ చెప్పారు. ప్రభాని అదౌలా కిష్టమైన చోట షోంబేకలియుట కిచ్చగించిన సమావేశాన్నేర్పాటు చేయవచ్చని యుథాంట్ అన్నారు.

కటాంగాయుద్ధ విరామాలను బ్రిగేడియర్ రిఖే సమావేశంలో వివరించారు.

చదరంగపు తోట

హేంబర్గు, డిసెంబరు 17

హేంబర్గు నగరంలో చదరంగపు ఆటగాళ్ళ విలాసార్థం ప్రత్యేకంగా ఒక తోట తయారు చేశారు. దీనిలో నల్లని తెల్లని రాళ్ళతో చదరంగపు బల్ల తయారు చేశారు. దీని వైశాల్యం 25 చదరపు గజాలుంటుంది. జంతువులని బట్టనీ కర్రతో తయారుచేశారు. ఇవి సుమారు "అడుగుల ఎత్తు వుంటాయి. నగరంలో పేరుపొందిన ఆట గాండ్రిందులో పాల్గొంటారు.

ఇంట్రా

షోంబే-అదౌలా సంప్రదింపులు సంభవమా?

కివూనుండి తిరిగిరమ్మని అదౌలాకు కేబుల్

లియోపాల్డువిల్, డిసెం 17

కటాంగా ప్రెసిడెంట్ షోంబేతో సంప్రదింపులుజరుపుటకు కివూనుండి ఇచటికిరావాల్సిందిగా కాంగోప్రధాని అదౌలాకోరబడినాడు.

కాంగోలోని అమెరికా ప్రతినిధి, కాంగో విదేశీయాంగమంత్రి లొంబోతో, సమితినుండితిరిగిరావాల్సిందిగా కేబుల్స్ పంపబడ్డాయట అదౌలామొన్ననే యిచటినుండి కివూకు వెళ్ళాడు. సంప్రదింపులకై అమెరికా ప్రయత్నిస్తుందని తెలియుచున్నది.

——

జియోఫిజిక్సు పరిశోధనాగార స్థలపరిశీలనకు డా॥ థాకర్ రాక

హైద్రాబాదు, డిసెం 17

నిన్నయిచటికి విచ్చేసిన కేంద్ర శాస్త్ర, పారిశ్రామికపరిశోధన మంత్రిత్వ కార్యదర్శి డా॥ ఎమ్. ఎస్. థాకర్ హైద్రాబాదులో భారత ప్రభుత్వం నెలకొల్పదలచుకొన్న జియోఫిజికల్ పరిశోధనాగార స్థలమును పరిశీలిస్తారు.

హైద్రాబాదులో 150 ఎకరాల భూమినిచ్చుటకు రాష్ట్ర ప్రభుత్వ మిందివరకే సుముఖతను వెల్లడించింది శూర్పుదేశాలలోకెల్ల మిక్కిలి అధునాతనపద్ధతిలో యీ పరిశోధనాగారం నిర్మింపబడుతుంది.

కూచిపూడి నాట్యాచార్యుడు శ్రీ కోరాడరామమూర్తి రాక

హైద్రాబాద్, డిసెం 17

భారత ప్రభుత్వ మాన్యతపొందిన కూచిపూడి నాట్యాచార్యుడుగా ప్రసిద్ధిపహించిన శ్రీ కోరాడ రామమూర్తి (ఆగ్రా యూనివర్సిటీ పోస్టుగ్రాజుయేటు) డిసెంబరు 18 వ తేదీ ఉదయం బొంబాయి నుంచి విమానములో హైద్రాబాదు చేరుకుంటున్నారు. వీరు 1960 సంవత్సరములో సంస్కృతీప్రతినిధ్యంవహించి భారత ప్రభుత్వం పంపగా దక్షిణ అమెరికా పర్యటించివచ్చారు. ఈసందర్భములో ప్యారిస్‌లో జరిగిన అంతర్జాతీయ నాట్య కళా పోటీలలో పాల్గొని పురుషులలో ఉత్తమ నటకులుగా గుర్తింపబడి ప్రపంచ బహుమతిని అందుకున్నారు. అనంతరం ఆఫ్రియా సొసైటీ ఆహ్వానంమీద శ్రీమతి ఇంద్రాణీ రహమాన్‌తో కూడ అమెరికాలో పర్యటనకు వెళ్ళారు.

——

ఆంధ్రా యూనివర్సిటీ సెనేట్‌కు గుడివాడ మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నిక

హైద్రాబాద్, డిసెం 16

గుడివాడ మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ చెరుకూరి పిచ్చయ్యచౌదరి స్థానిక సంస్థల నియోజకవర్గంనుంచి ఆంధ్రా యూనివర్సిటీ సెనేట్ సభ్యులుగా యెన్నికయినారు.

——

ప్రభుత్వానికి పంచాయతీల ఋణ దరఖాస్తులు

హైద్రాబాద్, డిసెం 17

వేలేర్ పంచాయతీ గ్రామములో మార్కెటును నిర్మించుటకై రాష్ట్ర నిధులనుంచి 5 వేలరూపాయలఋణం మంజూరుచేయవలసిందని రాష్ట్రప్రభుత్వానికి దరఖాస్తుపెట్టింది.

కపిలేశ్వరపురం పంచాయతీ కూడ మార్కెటు నిర్మాణం కొరకు 10 వేల అప్పును యివ్వవలసిందని దరఖాస్తు పెట్టింది.

——

దక్షిణ భారత్ హిందీప్రచారసభ పరీక్షలకు గుర్తింపు

హైద్రాబాదు, డిసెం 17

దక్షిణ భారత హిందీ ప్రచారసభ నిర్వహించే ప్రాథమిక మరియురాష్ట్ర భాష పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తిస్తూ వారిని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ జరిపే భాష పరీక్షలందు ప్రథమ ద్వితీయ శ్రేణులలో ఉత్తీర్ణులైన వారితో సమానులుగా పరిగణించుటకు నిశ్చయించింది.

.....

శ్రీ సీతారామ్ బాగ్ మందిరంలో డిశంబరు 18వ తేదీన వైకుంఠ ఏకాదశి ఉత్సవంజరుగుతుంది. ఆనాడు ఉదయం 5 గంటలనుంచి మధ్యాహ్నం 1 గంటవరకు ప్రజలు స్వామి ధర్మదర్శనం చేసుకోవచ్చు.

గ్రామ వార్తలు

మట్పూరు గ్రామంలో గ్రామనాయకులకు శిక్షణ

మహబూబ్‌నగర్, డిసెం 17

మట్పూర్‌లో యిటీవల 8 రోజుల పాటు నిర్వహించబడ్డ గ్రామ నాయకుల శిక్షణ శిబిరంలో 50 గ్రామ పంచాయతీలుపాల్గొన్నాయి. మట్పూర్ సర్పంచ్ శ్రీ నరసింహారెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రీ గులాం అహ్మద్ గ్రామస్థులకు నాయకులకు నవీన పద్ధతులలో భూమిని సాగుచేయుట వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. నాయకులు బ్లాక్ సిబ్బంది, వారిజనులు 70 కంపోస్టు పిట్లను యేర్పాటు చేసుకొనుటకై చేసిన శ్రమదాన కార్యక్రమంలో తోడ్పడ్డారు. శిబిరంలో వ్యవసాయం, పశుపోషణ మొదలైన విషయాలలో అనుసరించవలసిన అధునాతన పద్ధతులు ప్రయోగ రూపంలో చూపబడ్డాయి. సాంస్కృతిక కార్యక్రమాలుకూడ జరిగాయి.

——

జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీకి నారాయణపేట ప్రతినిధుల యెన్నిక

మహబూబ్‌నగర్, డిసెం 17

నారాయణపేటలోని పబ్లిక్ లైబ్రరీల పాలకవర్గాలు యీనెల 15 న సమావేశమైజరిపిన జిల్లాలైబ్రరీ అథారిటీ సభ్యత్వ ఎన్నికలలో శ్రీ జి చిన్నయ్య, ఎస్. బాలప్ప ప్రభృతులు యెన్నికైనారు.

.....

పొతంగల్‌లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నెలకొల్పుటకై స్థానికుల విరాళం

నిర్మల్, డిసెం 17

నిర్మల్ బ్లాక్‌లోని పొతంగల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నెలకొల్పుటకై స్థానిక ప్రజలు రు. 10 వేలు విరాళ మిచ్చారు. ఈ కేంద్రం ఏర్పాటుచేసే విషయంలో నిర్మల్ సమితి నిర్ణయం తీసుకోవలసి ఉన్నది.

.....

బాలానగరంలోసంతయేర్పాటు

షాద్‌నగర్, డిసెం 17

షాద్‌నగర్ తాలూకా బాలానగరంలో ప్రతిసోమవారము సంతజరుగునటుల ఏర్పాటుచేయనైనది. యీ నెల 25 వ తేదీ సోమవారం నాడు ప్రారంభముకాగలదు. దీనిలోపశువుల సంత గూడ అదే రోజు జరుపబడును.

——

కిషన్‌నగరము అప్రోచురోడ్డు నిర్మాణానికి ఉపక్రమణ

కిషన్‌నగరం, డిసెం 17

ఆంధ్రప్రదేశ్ పాలసరఫరా పథకం కమీషనర్ శ్రీ ప్రభాకరరావు ఐ.ఎ.యస్. యీనెల 14 న కిషన్‌నగరము నుండి పి. డబ్ల్యు. డి. రోడ్డువరకు నిర్మాణించబోవు అప్రోచురోడ్డునకు పారంభోత్సవముచేశారు ఈ రోడ్డు నిర్మాణానికి రూ. లు 12000-00 లక్షల్ అంచనావేయబడింది. దీనిని పంచాయితీసమితి కొందురుబ్లాకు 50 శాతము విరాళపువర్ధతిపై పూర్తి చేస్తూంది. శ్రీ ప్రభాకరరావు దీనికి ప్రారంభోత్సవముచేస్తూ ఈ రోడ్డు యొక్క ప్రాముఖ్యతను గురించి గ్రామస్థులకు వెల్లడించారు. ప్రణాళికల సాఫల్యానికి ప్రజల సహకారాన్ని గూర్చికూడ మాట్లాడారు. వీరు శ్రీరంగాపూరు మరియు కిషన్‌నగరము గ్రామాలలో అక్కడ ఉన్న పాలసరఫరా సహకార సంఘసభ్యులతోకూడ చాలసేపు చర్చించారు. సభ్యులకు పాలలోని కొవ్వుపదార్థాన్ని అధికం చేసేందుకు తగు వైద్యచర్యలను సూచించారు. శ్రీయం. రాంచంద్రారెడ్డి, (స్పెషల్ ఆఫీసరు కూడ సభ్యులకుమేలుకరమైనపాలను) అధికంగా సరఫరాచేసేందుకు కొన్ని సూచనలిచ్చారు శ్రీ యం. దామోదరరెడ్డి సమితి అధ్యక్షులు శ్రీ వి. వెంకటేశ్వర్లు బి. డి. ఓ, అతిథులను ఆహ్వానించారు.

——

వన్యమృగ రక్షణ నిధికి బ్రిటన్‌లో పౌ 40,000 లు

లండన్, డిసెం 16

వన్యమృగ రక్షణ నిధికి బ్రిటన్‌లో 30,000ల నుండి మొత్తంపౌ40,000లు విరాళముగా ఇచ్చినారు. ఈ నిధికి ఎడింబరో ప్రభువు అధ్యక్షుడు. నిధి నుంచి 18 పథకాలకు ధన సహాయం ఇచ్చినారు.

——

పాక్‌లోఅంబర్ చరఖావాడకం

ఢాకా, డిసెం 17

తూర్పుపాకిస్థాన్‌లోని కోమిల్లాలో భారత అంబర్ చరఖాలు వాడబడుచున్నవి. కోమిల్లాలోని ఒక వాణిజ్య సంస్థ వీటిని తెప్పించింది. కొన్ని అంబర్ చరఖాలు అభివృద్ధిపరచబడికూడ వాడబడుచున్నవి. తూర్పు పాకిస్తాన్‌లో చేనేతగుడ్డకుగిరాకీ పెరిగినందున అంబర్ చరఖాలద్వారా ఉత్పత్తి సాగుచున్నదని పాక్‌ప్రభుత్వ లఘు పరిశ్రమల డైరెక్టర్ జనరల్ తెలిపారు.

నగర వార్తలు

జెమినీసర్కస్

రాష్ట్రపోలీసు యిన్స్పెక్టర్ జనరల్ శ్రీ. కె. కె. నంబియార్ నిన్న రాత్రియిక్కడ జెమినీసర్కస్ ప్రదర్శనాలను ప్రారంభించారు. ఈ సర్కస్ సంస్థ యీనగరానికి రావటమిదే ప్రథమం. ఈ సంస్థకుచెందిన కళాకారులు ప్రదర్శనంలో తమప్రతిభచూపి ప్రేక్షకుల నాకర్షించారు. ఇంకాదీనిలోని జంతువులు చేయుపనులు ఫీట్లు దిగ్భ్రమను కలిగించాయి.

హుస్సేనీఆలం ప్రాంతంలో సంఘసేవకుల సమావేశం

హుస్సేనీఆలంలో నిన్న జరిగిన సంఘసేవకుల సమావేశానికి కృష్ణానంద్ అధ్యక్షత వహించారు. మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ బాపురెడ్డి తెలంగాణాప్రాంతంలో మద్యనిషేధం అమలు ప్రతిపాదనను హర్షిస్తూ ఒక తీర్మానాన్ని సమావేశంలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంలోఉపన్యసించిన ప్రముఖులుజంటనగరాలలోనిగుడంబాదుకాణాలను అదుపులో పెట్టుటకై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి విఫలమైనదన్న భావాన్ని వ్యక్తం చేస్తూ విమర్శించారు.

లేఖావళి

ఉస్మానియా విశ్వ విద్యాలయం అయ్యా!

సెప్టెంబరు. 1961, పి. యు. సి. పరీక్షాఫలితాలు నవంబరు 30 వ తేదీన ప్రకటించి, తప్పిన విద్యార్థులు మరల పరీక్షకుకట్టుటకుగాను గడువు డిసెంబరు 11 తారీకువరకూప్రకటించడంజరిగింది. అందు మూడు రోజులు సెలవులుపోగా ఎనిమిది రోజులు మాత్రమే మిగిలినవి. తర్వాత 18 వ తేదివరకూ రోజుకు ఒకరూపాయి వంతున జరిమానాచెల్లిస్తూడబ్బుకట్టవలసిందిగా కూడాప్రకటించారు. మార్కులు తెలియంది పరీక్షకుకట్టడం అసంభవం. ఈ కొద్దివ్యవధిలో ప్రతివారూ పరీక్షలకు కట్టడమనేది ఎట్లా సాధ్యమవుతుందో అధికార్లు గ్రహించాలి.

పరీక్ష మార్కులకుగాను 11 వతేదీ డబ్బుకట్టగా, 18 వ తేదీ ఒక రసీదు ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు యిచ్చారు. అందులో 18 వ తేదీన మార్కులు తీసుకొనవలసిన తేదీ చేశారు, మార్కులు యిచ్చుటకుగాను యింతవ్యవధి ఎందులకని అడుగగా వారుసరిఅయిన సమాధానం యివ్వలేదు. ఒకరోజుగడిచిన ఒక రూపాయి నష్టపడుతూ వుండవలసిందేనా? అధికార్లు స్వల్పవ్యవధిలో డబ్బు కట్టవలసిందనిప్రకటించినప్పుడు. వారుకూడా త్వరగా మార్కులు యిచ్చే ఏర్పాటు చేయలేరా? ఈక్లిష్టపరిస్థితులలో విద్యార్థులు రోజుకు ఒక రూపాయి వంతున అనవసరంగా విశ్వ విద్యాలయానికి ధారపోయాలంటే ఎంతకష్టమవుతుందో గ్రహించారా? అక్కడవర పతివున్నవాళ్ళకు త్వరగానూ, లేనివారికి ఆలస్యంగానూ యివ్వడం సమంజసమేనా? ఇప్పటికయినా ఉస్మానియా అధికార్లు పైవిషయాలను గ్రహించి, విద్యార్థులకు న్యాయం చేకూర్చడం ఎంతైనామంచిది.

ఇట్లు,
ఒకబాధితుడు

సుందర అండ్ కం.
రబ్బరుముద్రలు
కృష్ణబస్తాందండ
సుల్తాన్‌బజార్ హైద్రా.
Sundaram & Co. RUBBER STAMPS
జిల్లాలఆర్డర్లు.పి.పి.ద్వారా

దివి తాలూకా కాంగ్రెసు కార్యకర్తల సమావేశం

(స్వ.వి)

బందరు, డిసెం 17

ఈ నెలాఖరులోగా బందరు పార్లమెంటుస్థానానికి శ్రీ మండలి వెంకట కృష్ణారావు కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేయాలా లేక మానుకోవాలా అనేప్రశ్న తేల్చుకొనుటకుగాను దివి తాలూకా మండలాల అధ్యక్షులు కాంగ్రెసు కార్యకర్తలు, వర్కర్లు, అభిమానుల సమావేశ మొకటి దివి తాలూకా కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ సిద్ధినేని వెంకట సుబ్బారావు గారు యేర్పాటు చేయనున్నారు.

సెంట్రల్ రైల్వే ప్రకటన

ఈ రైల్వేలో సికింద్రాబాద్ డివిజన్‌లోని పర్బనీయందు వెజిటేరియన్ -నాన్- వెజిటేరియన్ రిఫ్రెష్‌మెంట్ రూమ్ (వెస్టరన్ మరియు ఇండియన్